కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ గురువారం 22 మే 2025
సంపుటి: 15, సంచిక: 46, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## సోనియా, రాహుల్‌కు 142 కోట్లు లబ్ధి

నేషనల్ హెరాల్డ్ కేసులో
ఈడీ సంచలన ఆరోపణ
విదేశీ నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను పెంచి పోషించారని ఫిర్యాదు
ఢిల్లీ కోర్టులో వాదనలు వినిపించిన ఈడి



2

## తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

2



# యావత్ భారతం అండగా ఉన్నా వెనకడుగు వేసిన మోడీ

**పాక్‌పై ప్రతీకారం తీర్చుకోవడంలో ప్రధాని విఫలం**
**ప్రధాని వైఫల్యాన్ని కప్పిపుచ్చేందుకు తిరంగా యాత్ర**
**ట్రంప్ ఒత్తిడికి తలొగ్గిన మోడీ**
**రాజీవ్ వర్ధంతి కార్యక్రమంలో సీఎం రేవంత్**

హైదరాబాద్ మే 21(నిఘా న్యూస్) మోదీ ప్రభుత్వం ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పహల్గాం దాడి తర్వాత దేశం అంతా ముక్త కంఠంతో కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలిచిందని, కానీ పాకిస్తాన్ కు బుద్ధి చెప్పడంలో కేంద్రం ప్రభుత్వం విఫలమైందని అన్నారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా మోదీ ప్రభుత్వం వెనకడుగు వేసిందని, గొప్పల కోసం పార్టీ శ్రేణులను వీధుల్లో తిప్పుతున్నారని విమర్శించారు. బుధవారం రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి సీఎం రేవంత్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ దేశానికి వన్నె తెచ్చిన నేత రాజీవ్ గాంధీ అని ఈ సందర్భంగా కొనియాడారు. 18 ఏండ్లకే యువతకు ఓటు హక్కు కల్పించారని, దేశంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీకి సొంతమని అన్నారు. 1971 పాకిస్తాన్ పై ఇందిరా గాంధీ యుద్ధం చేసి బలమైన గుణపాఠం చెప్పారని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేశారు. పాక్ ను రెండు ముక్కలు చేసి శాశ్వత గుణపాఠం చెప్పారని అన్నారు. భారత్ పై తీవ్ర వాద ముసుగులో దాడి జరిగితే ఇందిరాగాంధీ తెగువ గుర్తు చేసుకొస్తుందని అన్నారు. దాదాపు 54 ఏండ్ల తర్వాత కూడా ఉక్కు మహిళ తెగువను ప్రపంచం గుర్తు చేసుకుంటుందని అన్నారు. తీవ్రవాదంపై పోరాడటం ప్రతి భారతీయుడి కర్తవ్యమని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అన్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఆపరేషన్ కేంద్రానికి అండగా నిలిచామని, క్యాండిల్ ర్యాలీతో తెలంగాణలో కేంద్రానికి మద్దతుగా ర్యాలీ చేశామని గుర్తు చేశారు. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ తో పాటు ప్రజలందరూ అండగా ఉన్నప్పటికీ, ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయి వచ్చిన అవకాశాన్ని ..మిగతా 2లో






**తొలి ఏడాదిలో ఐదు లక్షల మందికి**

# యువ వికాసం

**రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున పత్రాలు అందజేత**
**నెలాఖరులోగా ఇన్చార్జి మంత్రుల ఆమోదంతో ఫైనల్ లిస్టు**

హైదరాబాద్ మే 21 (నిఘా న్యూస్) నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద తొలి ఏడాదిలోనే రాష్ట్రంలో 5 లక్షల మందికి మంజూరు పత్రాలు జారీ చేయాలని సర్కార్ నిర్ణయించింది. ఇందుకు రాష్ట్రవ్యాప్తంగా చకచకా ఏర్పాట్లు సాగుతుండగా, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో మాత్రం ఇంకా వేగంగా ఎంపిక ప్రక్రియ అనేది సాగుతోంది. ఇలా మండల స్థాయిలో లబ్ధిదారుల లెక్కలు తేల్చి ఆ జాబితాను జిల్లా కమిటీలకు అందించనున్నారు. వారు ఎంపిక చేసిన తుది జాబితా లబ్ధిదారులను ఈ నెలాఖరులోగా ఇన్‌ఛార్జి మంత్రి ఆమోదముద్రతో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజు(జూన్ 02) వారికి మంజూరు పత్రాలు అనేవి పంపిణీ చేసేలా కసరత్తు చేస్తున్నారు. లబ్ధిదారులను తేల్చేందుకు గ్రామాల వారీగా దరఖాస్తులను ఆయా అధికారులు పరిశీలించనున్నారు. ప్రస్తుతం మండల కమిటీల ఆధ్వర్యంలో లబ్ధిదారుల జాబితా రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఒక కుటుంబంలో ఒక్కరికి మాత్రమే స్వయం ఉపాధి పథకం మంజూరు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో కేటగిరీల వారీగా వచ్చిన దరఖాస్తులను అధికారులు పరిశీలిస్తున్నారు. గత ఐదేళ్లలో ప్రభుత్వ పరంగా ఏ కార్పొరేషన్ నుంచి లబ్ధి పొందారా లేదా ..మిగతా 2లో

## చివరి అంకానికి చేరిన...

# మావోయిస్టుల ఏరివేత!

**ప్రజలకు శాంతియుతమైన జీవనం అందించాలన్నదే లక్ష్యం: ప్రధాని**

- మావోయిస్టుల నిర్మూలనలో మైలురాయిని అధిగమించాం: అమిత్ షా
- మూడు దశాబ్దాలలో ప్రధాన కార్యదర్శి స్థాయి వ్యక్తిని హత మార్చడం తొలిసారి
- నారాయణపూర్-బీజాపూర్-దంతెవాడ జిల్లాల సరిహద్దులో ఘటన
- ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు మృతి
- నంబాల కేశవరావుపై రూ.1.5 కోట్ల రివార్డు
- మొత్తం 27 మంది మావోయిస్టుల హతం
- ఎదురు కాల్పుల్లో పోలీసు సహాయకుడు ఒకరు మృతి





న్యూఢిల్లీ మే 21 (నిఘా న్యూస్) ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. నారాయణపూర్-బీజాపూర్-దంతెవాడ జిల్లాల సరిహద్దులో ఉన్న అడవుల్లో భద్రతా దళాలతో జరిగిన భారీ ఎన్ కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత, నంబాళ్ల కేశవరావు సహా 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. ప్రధాన కార్యదర్శి స్థాయి నేత ఎన్‌కౌంటర్‌లో మరణించడం 30 ఏళ్లలో తొలిసారని కేంద్రం హోంమంత్రి అమిత్ షా ఎక్స్ వేదికగా ..మిగతా 2లో



**పాలన చేతగాని...**

# దద్దమ్మ ప్రభుత్వం

**కాళేశ్వరంపై కాంగ్రెస్ బిజెపి నాటకాలు**
**కాళేశ్వరంపై కుట్రలతో అభివృద్ధిని బలి పెడుతున్నారు**
**కేసీఆర్‌కు నోటీసులపై కేటీఆర్ స్పందన**

హైదరాబాద్ మే 21 (నిఘా న్యూస్) కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికొదిలి, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆయన మండిపడ్డారు. ఇది కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి ఆడుతున్న రాజకీయ నాటకమని సంచలన ఆరోపణలు చేశారు. దిక్కుతోచని స్థితిలోనే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. గత 17 నెలలుగా పరిపాలనలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజల దృష్టిని పక్కదారి పట్టించేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజాపాలన కనుమరుగై, కమీషన్ల రాజ్యం నడుస్తోందని విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులే స్వయంగా కమీషన్లు లేనిదే పనులు జరగడం లేదని చెబుతున్నారు. దీనిని బట్టి రాష్ట్రంలో పరిస్థితి ఎంత ..మిగతా 2లో

# కుప్పంలో తిరుపతి గంగమ్మకు శ్రీవారి సారె

**సమర్పించిన సీఎం చంద్రబాబు, టీటీడీ ఛైర్మన్ దంపతులు**
**ఘనంగా అమ్మవారి విశ్వరూప దర్శనం**

కుప్పం మే 21 (నిఘా న్యూస్) చిత్తూరు జిల్లా కుప్పంలోని ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతర సందర్భంగా బుధవారం టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీవారి సారెను అందజేశారు. కుప్పం జాతర సందర్భంగా అమ్మవారికి టీటీడీ తరుపున సారె సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి దంపతులతో కలిసి ఛైర్మన్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి విశ్వరూప దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి మంచి జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు ప్రార్థించారు. ఏడాదికోసారి మాత్రమే కల్పించే అమ్మవారి విశ్వరూప దర్శనానికి భారీగా భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు శాంతా రామ్ పాల్గొన్నారు.





# ఏపీకి కుంకీ ఏనుగులు

**పంటలను రక్షిస్తాయన్న పవన్ కళ్యాణ్**
**ఏనుగులను అప్పగించిన సీఎం సిద్ధరామయ్య**

బెంగళూరు మే 21 (నిఘా న్యూస్) రాష్ట్రంలో జనావాసాల్లోకి వచ్చేసి పెద్ద ఎత్తున పంటల విధ్వంసంతో పాటు ప్రాణ, ఆస్తినష్టం కలిగిస్తున్న గజరాజుల గుంపును అటవీ ప్రాంతాల్లోకి తరిమికొట్ట గలిగే కుంకీ ఏనుగులు రానున్నాయి. ఇవాళ ఏపీకి కర్ణాటక కుంకీ ఏనుగులను అప్పగించింది. బెంగళూరులోని విధాన సౌధలో ముఖ్యమంత్రి ..మిగతా 2లో



## మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలికి షోకాజ్ నోటీసు

ఏడు రోజుల్లో వివరణ ఇవ్వాలని
లేని పక్షంలో
చర్యలు తప్పవని హెచ్చరిక

2

## ఏపీలో టీచర్ల బదిలీలు

ఈ నెల
15 నుంచి
ప్రక్రియ
మొదలు



2

మద్దతు ధర అందకుండా దళారులను

## ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

కేంద్ర వ్యవసాయ మంత్రికి ఫిర్యాదు చేసిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్



2




# ఏపీకి కుంకీ ఏనుగులు

మొదటి పేజీ తరువాయి...

సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివ కుమార్ చేతుల మీదుగా వీటి అప్పగింత కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాల్గొన్నారు.

నాలుగు కుంకీ ఏనుగులను కర్ణాటక ఏపీకి ఇచ్చింది. గజరాజులు చేస్తున్న పంటపొలాల ధ్వంసాన్ని ఇవి కట్టడి చేయనున్నాయి. ఈ మేరకు కుంకీ ఏనుగుల అప్పగింత, వాటి సంరక్షణకు సంబంధించిన డాక్యుమెంట్లను పవన్‌కు సిద్ధరామయ్య అందజేశారు. 'మానవులు, ఏనుగుల మధ్య సంఘర్షణను నివారించడానికి పొరుగు దేశాల సహకారం అవసరం. కర్ణాటక అత్యధిక ఏనుగుల జనాభా కలిగిన రాష్ట్రం. మన దగ్గర 3,695 ఏనుగులు ఉన్నాయి" అని సీఎం సిద్ధరామయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జార్జ్, దినేష్ గుండూరావు, బైరతి సురేష్, సెక్రటరీ జనరల్ షాలిని రజనీష్, ఇతరులు పాల్గొన్నారు. బుధవారం నాలుగు ఏనుగులను అందజేశారు. రాబోయే రోజుల్లో మరో రెండు ఏనుగులు అందజేయనున్నట్లు తెలిపారు.

కుంకీ ఏనుగుల అప్పగింత ఒప్పందం ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల మధ్య పరస్పర సహకారానికి ఓ కీలక ముందడుగని పవన్ కల్యాణ్ అన్నారు. వీటిని ఇచ్చిన కర్ణాటకకు కృతజ్ఞతలని తెలిపారు. ఏపీ ఎలాంటి సాయం అడిగినా కర్ణాటక ముందుకొస్తుందని పవన్ కల్యాణ్ ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల మధ్య సహకారం ఇలాగే కొనసాగాలని ఆకాక్షించారు. అడవులు, పర్యావరణం అంశాల్లో రాష్ట్రాలు పరస్పరం సహకరించుకోవాలన్నారు. ఏపీలో కుంకీ ఏనుగుల సంరక్షణకు ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేశామని వెల్లడించారు. కుంకీ ఏనుగుల రక్షణను తాను స్వయంగా పర్యవేక్షిస్తానని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు.


జనావాసాల్లోకి వచ్చేసి పెద్ద ఎత్తున పంటల విధ్వంసం, ప్రాణ, ఆస్తినష్టం కలిగిస్తున్న ఏనుగుల గుంపును అటవీ ప్రాంతాల్లోకి తరిమికొట్ట గలిగేవి కుంకీ ఏనుగులు. ప్రత్యేకంగా శిక్షణ పొందినవాటిని కుంకీ ఏనుగులుగా పరిగణిస్తారు. అటవీ ఏనుగులను మచ్చిక చేసుకోవడం, తరిమేయడం, మదమెక్కి ఉన్నవాటిని శాంతింప జేయడం ఇలా అన్ని రకాలుగా ఉపయోగపడే కుంకీ ఏనుగులను పట్టుకోవడం మొదలు వాటి శిక్షణ, ఆపరేషన్లలో వినియోగం వరకూ ప్రతి దశ ఆసక్తికరమే.

అడవిలో తిరిగే గజరాజుల గుంపు నుంచి వేరుపడి ఒంటరైన, కొన్ని ప్రత్యేక లక్షణాలున్న ఏనుగులను గుర్తించి వాటిని బంధిస్తారు. ఇందుకోసం తక్కువ వయసున్న, మగ ఏనుగులనే ఎంపిక చేసుకుంటారు. ఇటీవల కేరళలో ఒక ఆడ ఏనుగునూ కుంకీగా మార్చారు. పట్టుకున్నవాటికి శిక్షణ అందిస్తారు. వాటిని గుర్తించేందుకు ప్రత్యేక పేర్లు పెడతారు. కేరళ, తమిళనాడు, కర్ణాటక,రాష్ట్రాల్లో కుంకీ ఏనుగుల శిక్షణ కేంద్రాలున్నాయి.

### యావత్ భారతం

## అండగా ఉన్నా వెనకడుగు వేసిన మోడీ

మొదటి పేజీ తరువాయి...



మోదీ ప్రభుత్వం సద్వినియోగం చేసుకోలేదని విమర్శించారు. పాకిస్తాన్ విషయంలో అమెరికాకు లొంగిపోయి వెనకడుగు వేసిన మోదీ, గొప్పల కోసం పార్టీ శ్రేణులను వీధుల్లో తిప్పుతున్నారని మండిపడ్డారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విచక్షణ కోల్పోయి రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. మొట్టమొదట కేంద్రానికి అండగా నిలిచింది తెలంణ ప్రభుత్వమని. క్యాండిల్ ర్యాలీ తీసి కేంద్రానికి, బలగాలకు అండగా నిలిచామని అన్నారు. ఆ రోజు తాము చేసిన దానికి అభినందించడానికి నోరు కూడా రాలేదని విమర్శించారు. మహాత్మా గాంధీ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం అసువులు బాసారని, రాజీవ్ విగ్రహంపై సంకుచిత ఆలోచనతో విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఈ రోజు దేశం అంతా ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల త్యాగాలను గుర్తు చేసుకుంటున్నారని చెప్పారు. ఈ దేశానికి స్వాతంత్రం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని దేశ ప్రజల హక్కులను, స్వాతంత్య్రాన్ని కాపాడటాని కి అండగా నిలబడతామని ఈ సందర్భంగా సీఎం చెప్పారు.

### మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలికి

## షోకాజ్ నోటీసు

**హైదరాబాద్ మే 21 (నిఘా న్యూస్)** తెలంగాణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతా రావుకు పార్టీ అధిష్టానం షోకాజ్ నోటీసులిచ్చింది. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌పై చేసిన వ్యాఖ్యలు, గాంధీ భవన్‌లో నిరసన చేయడాన్ని కాంగ్రెస్ అధిష్టానం తప్పుబట్టింది. క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు సునీతా రావుకు జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నోటీసు జారీ చేశారు. సునీతా రావుకు ఏమైనా ఇబ్బంది ఉంటే పార్టీలో చర్చించాలి కానీ బహిరంగంగా మాట్లాడడం తప్పని, దీనిపై 7 రోజుల్లో వివరణ ఇవ్వాలని జాతీయ మహిళా కాంగ్రెస్ లేఖలో పేర్కొంది. వివరణ ఇవ్వకపోతే కాంగ్రెస్ నిబంధనల మేరకు చర్యలు ఉంటాయని నోటీసులో అధిష్టానం స్పష్టం చేసింది. కాగా కొద్ది రోజుల క్రితం గాంధీభవన్‌లో సునీతా రావు నిరసన తెలిపిన విషయం తెలిసిందే. ముఖ్యంగా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌పై పలు వ్యాఖ్యలు చేశారు. టీపీసీసీ చీఫ్ ఛాంబర్ ఎదుట సునీతారావు ధర్నాకు దిగారు. పది మంది మహిళా నాయకులతో కలిసి నిరసన చేపట్టారు. కాంగ్రెస్ మహిళా నేతలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని, పోస్టుల విషయంలో మహిళా నాయకులను పార్టీ పట్టించుకోవడం లేదని ఆమె ఆరోపించారు. ప్రభుత్వం, కార్పొరేషన్ పదవుల్లోనూ మహిళా నేతలకు సరైన ప్రాధాన్యత దక్కడం లేదని విమర్శించారు. మహేష్ గౌడ్ బంధువులకే పదవులు కట్టబెడుతున్నా రంటూ ఆరోపణలు గుప్పించారు. కార్పొరేషన్లు, పార్టీ కమిటీల్లో మహిళా కాంగ్రెస్ నేతలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ సునీతారావు గాంధీభవన్‌లో ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో అధికార పార్టీలో ఉంటూ పార్టీ ఆఫీసులో నిరసన చేపట్టడాన్ని అధిష్టానం తీవ్రంగా తప్పుబట్టింది. అలాగే టీపీసీసీ చీఫ్‌పై ఆరోపణలు చేయడాన్ని మహిళా కాంగ్రెస్ జాతీయ నాయకత్వం తప్పుబట్టింది. దీనిపై వివరణ ఇవ్వాల్సిందిగా సునీతారావుకు జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నోటీసులు జారీ చేశారు.

### చివరి అంకానికి చేరిన...

# మావోయిస్టుల ఏరివేత!

మొదటి పేజీ తరువాయి...



పేర్కొన్నారు.

**పోలీసు సహాయకుడు మృతి**

మాధ్ ప్రాంతంలో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నట్టు సమాచారం అందడంతో బీజాపూర్, నారాయణపూర్, దంతేవాడ బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాయి. ఈ క్రమంలోనే మావోయిస్టులు తారసపడి కాల్పులు జరపడం వల్ల భద్రతా దళాలు ఎదురు కాల్పులు జరిపాయి. ఈ ఎన్ కౌంటర్ లో 28 మంది మవోయిస్టులు మరణించినట్టు అధికారిక వర్గాలు తెలిపాయి. ఈ ఎదురు కాల్పుల్లో పోలీసు సహాయకుడు ఒకరు మృతి చెందినట్లు చత్తీస్‌గఢ్ హోంమంత్రి విజయ్ వర్మ తెలిపారు. ఈ ఘటనలో గాయపడిన జవానుకు ప్రాణాపాయం లేదని వెల్లడించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉదయం నుంచి భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య భారీగా ఎదురు కాల్పులు జరుగుతున్నట్టు సమాచారం. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

**నంబాల కేశవరావుపై రూ.1.5 కోట్ల రివార్డు**

ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరణించారు. బసవరాజు ఉన్నారన్న సమాచారంతో మాధ్ ప్రాంతాన్ని బలగాలు చుట్టుముట్టినట్టు తెలుస్తోంది. నంబాల కేశవరావుపై కోటిన్నర రివార్డు ఉందని పోలీసులు తెలిపారు. గణపతి రాజీనామాతో పార్టీకి సుప్రీం కమాండర్ బాధ్యతలను నంబాల కేశవరావు నిర్వహించారు. నంబాల కేశవరావు స్వస్థలం శ్రీకాకుళం జిల్లా జియ్యన్నపేట. తూర్పు గోదావరి, విశాఖలో మావోయిస్టు పార్టీలో పనిచేశారు. పీపుల్స్‌వార్ వ్యవస్థాపకుల్లో నంబాల కేశవరావు ఒకరు. మావోయిస్టు సెంట్రల్ మిలిటరీ కమిషన్ అధిపతిగా నంబాల కేశవరావు పనిచేశారు.

**మాస్టర్ మైండ్ నాంబాల కేశవరావు**

వరంగల్ ఆర్‌ఈసీలో నంబాల కేశవరావు ఇంజినీరింగ్ చదివారు. ఆయన తండ్రి ఉపాధ్యాయుడు. 1984లో ఎంటెక్ చదువుతూ పీపుల్స్ వార్ సిద్ధాంతల పట్ల నంబాల కేశవరావు ఆకర్షితులయ్యారు. గెరిల్లా యుద్ధం, ఐఈడీ పేలుడు పదార్థాల వినియోగంలో మావోయిస్టు పార్టీకి మూలస్తంభంగా ఉన్నారు. 1987లో బస్తర్ అడవుల్లో మాజీ ఎల్టీటీఈ, మాజీ సైనికుల వద్ద శిక్షణ తీసుకున్నారు. 2018 నవంబర్‌లో గణపతి రాజీనామా తర్వాత మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నంబాల బాధ్యతలు చేపట్టారు. 2010లో ఛత్తీస్‌గఢ్‌లో 76 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్ల మృతి ఘటనకు నంబాల సూత్రధారిగా ఉన్నారు.

**ఇంత పెద్ద నేత చనిపోవడం- ఇదే మొదటిసారి: అమిత్ షా**

పోలీసుల ఎన్‌కౌంటర్‌లో సీపీఐ మావోయిస్టు ప్రధాన కార్యదర్శి నంబాల కేశవ్ రావు చనిపోయినట్లు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ మేరక ఎక్స్‌లో పోస్ట్ చేశారు. నక్సలిజంపై భారత్ చేస్తున్న మూడు దశాబ్దాల పోరాటంలో ప్రధాన కార్యదర్శి స్థాయి నాయుకుడిని భద్రతా దళాలు అంతం చేయడం ఇదే మొదటిసారి అని అన్నారు.

"నక్సలిజాన్ని నిర్మూలించే పోరాటంలో ఇది మైలురాయి. బుధవారం ఛత్తీస్‌గఢ్‌లోని నిరాయణపుర్‌లో జరిగిన ఆపరేషన్‌లో మన భద్రత దళాలు 27మంది భయంకరమైన మావోయిస్టులను మట్టుబెట్టాయి. వీరిలో సీపీఐ మావోయిస్టు ప్రధాన కార్యదర్శి, అగ్ర నాయకుడు, నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగానిలిచిన నంబాల కేశవ్ రావు అలియాస్ బసవరాజు ఉన్నారని అమిత్ షా పేర్కొన్నారు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్‌లో పాల్గొన్న భద్రతా దళాల ధైర్య సాహసాలను ప్రశంసించారు. ఈ ఆపరేషన్ తర్వాత ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్రలో 54మంది నక్సలైట్లు అరెస్టు అయ్యారని, 84మంది లొంగిపోయారని తెలిపారు. 31 మార్చి 2026లోగా నక్సలిజాన్ని నిర్మూలించాలని మోదీ ప్రభుత్వం నిశ్చయించుకుందని ఉద్ఘాటించారు.

**ప్రధాని మోదీ రిట్వీట్**

"ఈ అద్భుతమైన విజయం సాధించిన మన దళాలను చూసి గర్విస్తున్నాము. మావోయిజం ముప్పును నిర్మూలించడానికి, మన ప్రజలకు శాంతి, పురోగతితో కూడిన జీవితాన్ని అందించడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని అమిత్ షా ట్వీట్‌ను రిట్వీట్ చేశారు ప్రధాని మోదీ.



### పాలన చేతగాని...

## దద్దమ్మ ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి...

దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు" అని కేటీఆర్ పేర్కొన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలి 8 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనను, నల్గొండలో సుంకిశాల ప్రాజెక్టు కుప్పకూలిన ఉదంతాన్ని ప్రస్తావిస్తూ, ప్రభుత్వం బాధితులకు సహాయం అందించడంలో, ఘటనలపై స్పందించడంలో విఫలమైందని కేటీఆర్ దుయ్యబట్టారు. "కమీషన్ల మీద ఉన్న ఆరాటం, సహాయక చర్యలపై కూడా చూపలేక పోయారు. మృతదేహాలను వెలికి తీయడానికి కూడా సాహసం చేయలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది అంటూ తీవ్ర పదజాలంతో విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని బలి పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని నోటీసులు ఇచ్చినా, ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు విషయంలో వెనక్కి తగ్గేది లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. మీరు ప్రకటించిన ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయి. తులం బంగారం, నాలుగు వేల రూపాయల పింఛన్ల హామీ ఏమైంది. వీటిపై ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటాం" అని అన్నారు. చట్టాలపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, ఎప్పటికైనా న్యాయం, ధర్మమే గెలుస్తాయని, నిజాయతీ ఓడిపోదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నోటీసులు కేవలం చిల్లర ప్రయత్నాలని, దూదిపింజల్లా ఎగిరిపోతాయని కేటీఆర్ తేలిగ్గా కొట్టిపారేశారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గమనిస్తున్నారని, త్వరలోనే వారిని తిరస్కరించడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.

# ఏపీలో టీచర్ల బదిలీలు

## ఈ నెల 15 నుంచి ప్రక్రియ మొదలు

**అమరావతి మే 21 (నిఘా న్యూస్)** రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులు ఎంతగానో ఎదురు చూస్తున్న బదిలీలకు కూటమి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో ప్రధానోపాధ్యాయులు ఐదేళ్లు, ఉపాధ్యాయులు ఎనిమిదేళ్ల సర్వీసు పూర్తయితే తప్పనిసరిగా బదిలీ కావలసి ఉంటుందని ఇందులో పేర్కొంది.ఏపీలో ఉపాధ్యాయ బదిలీల నియంత్రణ నిబంధనలు 2025 నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రభుత్వ యాజమాన్యంలోని ఫౌండేషన్, ప్రైమరీ స్కూళ్ల నుంచి హైస్కూల్ వరకు జెడ్పీ, మున్సిపల్ స్కూళ్లలోని ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి కొత్తగా మార్గదర్శకాలు ఇచ్చింది. గ్రేడ్ 2 హెడ్ మాస్టర్లు, స్కూల్ అసిస్టెంట్, సెకండరీ గ్రేడ్ టీచర్లు ఇతర కేడర్ బదిలీల్లో హేతుబద్ధీకరణ కోసం మార్గదర్శకాలతో కూడిన నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రతీ విద్యా సంవత్సరంలో మే 31 తేదీ నాటికి సదరు పాఠశాలలో 5 ఏళ్ల సర్వీసు పూర్తి అయిన గ్రేడ్ 2 హెడ్ మాస్టర్లు, 8 ఏళ్ల సర్వీసు పూర్తి అయిన ఉపాధ్యాయులకు బదిలీ వర్తించనుంది. కేటగిరి -1కి ఒక పాయింట్, కేటగిరి-2కి రెండు పాయింట్లు, కేటగిరి-3కి మూడు పాయింట్లు, కేటగిరి-4 కి ఐదు పాయింట్లు, ఐదు స్టేషన్ పాయింట్లు ఇవ్వనున్నట్లు వెల్లడించింది. సర్వీస్ పాయింట్లు ఏడాదికి 0.5గా పేర్కొంది. మే 31 నాటికి ఖాళీలు, పదవీ విరమణ చేసే స్థానాలు, హేతుబద్ధీకరణ ఖాళీలు, తప్పనిసరిగా బదిలీ అయ్యే స్థానాలు, ఏడాదికిపైగా గైర్హాజరైన టీచర్ల ఖాళీలు, స్టడీ లీవ్ ఖాళీలను చూపించనున్నట్లు ప్రభుత్వం వివరించింది. చాలా రోజులుగా టీచర్ల బదిలీలకు కూటమి ప్రభుత్వం కసరత్తులు చేస్తున్న సంగతి తెలిసిందే. ఉపాధ్యాయులకు మే నెలలో బదిలీలు చేపట్టేందుకు పాఠశాల విద్యాశాఖ కసరత్తు చేస్తోందని అధికారులు ముందుగానే తెలిపిన సంగతి విదితమే. వారి బదిలీలకు సంబంధించి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకొచ్చింది. మొదటిసారి ఈ చట్టం ప్రకారం బదిలీలు చేయబోతున్నట్లు గతంలోనే ప్రకటించారు.

### సోనియా, రాహుల్‌కు

## 142 కోట్లు లబ్ధి

**న్యూఢిల్లీ మే 21 (నిఘా న్యూస్)** నేషనల్ హెరాల్డ్‌కు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) సంచలన ఆరోపణలు చేసింది. వారు రూ.142కోట్లు లబ్ధి పొందారని పేర్కొంది. ఆ ఆదాయాన్ని వాళ్లు ఉపయోగించుకున్నట్లు తెలిపింది. ఢిల్లీ ప్రత్యేక కోర్టులో బుధవారం జరిగిన విచారణ సందర్భంగా వాదనలు వినిపించిన ఈడీ ఈ మేరకు ఆరోపణలు చేసింది. విదేశీ నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను పెంచి పోషించారనే ఫిర్యాదు మేరకు ఈడీ, సీబీఐ దర్యాప్తు చేస్తున్నాయి. సీబీఐ విచారణ మధ్యలో నిలిచిపోయినప్పటికీ, ఈడీ దర్యాప్తు మాత్రం సాగుతోంది. 2023 నవంబరులో జప్తుచేసిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ కు చెందిన రూ.751.9కోట్ల ఆస్తుల స్వాధీనానికి ఈడీ చర్యలు ప్రారంభించింది. ఈ మేరకు నోటీసులు జారీ చేసింది. అద్దెకు ఉంటున్నవారు ఇకపై తమకే ఆ మొత్తం చెల్లించాలని తెలిపింది. అక్రమ చెలామణి నిరోధక చట్టం ప్రకారం జప్తు చేసిన ఆస్తులను స్వాధీనం చేసుకొనే ప్రక్రియ చేస్తున్నామని తెలిపిన ఈడీ ఢిల్లీ, ముంబయి, లఖ్‌నవూలోని భవనాలకు నోటీసులు అంటించింది. నేషనల్ హెరాల్డ్ అనేది 1938లో జవహర్‌లాల్ నెహ్రూ స్థాపించిన చారిత్రక వార్తాపత్రిక. ఈ పత్రికలో అవకతవకలు జరిగాయంటూ 2012లో బీజేపీ నేత సుబ్రమణియన్ స్వామి పటిషన్‌ను దాఖలు చేశారు. ఈ నేషనల్ హెరాల్డ్ పత్రిక, అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ సంస్థలో మనీ లాండరింగ్ జరిగినట్లు ఈడీ గుర్తించింది. కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి సంబంధించిన యంగ్ ఇండియన్ ప్రైవేట్ కంపెనీ ఏజెఎల్ సంస్థకు చెందిన విలువైన స్థలాలను కేవలం రూ.50 లక్షలకే దక్కించుకున్నట్లు అభియోగాలు మోపింది. వైఐఎల్‌లో రాహుల్‌కు 38శాతం, సోనియాకు 38శాతం షేర్లు ఉన్నాయి. ఏజేఎల్‌కు చెందిన 99 శాతం షేర్లను యంగ్ ఇండియన్ లిమిటెడ్‌కు బదిలీ చేశారు. ఈ లావాదేవీ మనీలాండరింగ్‌లో భాగమన్నది ఈడీ ప్రధాన ఆరోపణ. మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసిన ఈడీ 2021 నుంచి అధికారికంగా దర్యాప్తును ప్రారంభించింది. 2025 ఏప్రిల్ 9న మనీలాండరింగ్ నిరోధక చట్టంలోని సెక్షన్లు 3, 4 కింద చార్జిషీట్ దాఖలు చేసింది. ఈ కేసులో సోనియా గాంధీని ఏ1గా, రాహుల్ గాంధీని ఏ2గా ఈడీ చేర్చింది. కాంగ్రెస్ నాయకులు సామ్ పిట్రోడా, సుమన్ దూబే వంటి వారు కూడా నిందితులుగా ఉన్నారు.

### మద్దతు ధర అందకుండా...

## దళారులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

**కేంద్ర వ్యవసాయ మంత్రికి ఫిర్యాదు చేసిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్**



**న్యూఢిల్లీ మే 21 (నిఘా న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో సన్నకారు, చిన్న కారు, రైతులు పడుతున్న ఇక్కట్లను ఎదురవుతున్న పలు సమస్యలను కేంద్ర వ్యవసాయ శాఖ గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ని ఢిల్లీలోని కృషి భవన్ లో కలిసి వివరించిన తెలంగాణ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్. కాంగ్రెస్ ప్రభుత్వం దళారీలను ప్రోత్సహించడం వలన వ్యవసాయ పంటలకు, వాణిజ్య పంటలకు, ధాన్యానికి, పసుపుకి, పత్తికి, మిర్చికి, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అందకుండా పోతోందని వాపోయారు. ఫసల్ బీమా యోజన అమల్లో తీసుకువచ్చే విధంగా ఆదేశాలు జారీ చేయ.ాలని ఖరీఫ్ రబీ సీజన్లలో ఎరువుల కృత్రిమ కొరతలు సృష్టించడానికి కొంతమంది వ్యాపారులు కల్తీ విత్తనాలు అమ్మకాల వల్ల రైతులకు నష్టం జరుగుతుందని వారికి వివరించారు. వ్యవసాయ శాఖకు అనుబంధంగా ఉన్న అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో కూడుకున్న నోడల్ అధికారిని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను కోరారు. వ్యవసాయ పనిముట్ల మీద ఉన్న సబ్సిడీలను ఎత్తివేసారని పిఎం కుసుం పథకాన్ని అమలు జరపకుండా నీరు గారిస్తున్నారని ఫిర్యాదు చేశారు. రైతు రుణమాఫీ సరిగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం వల్ల ఇంకా వేలాది రైతులు రుణ గ్రస్తులుగానే మిగిలారని కొత్తగా పరపతి వ్యవసాయ రుణాలు ఇవ్వటానికి ఏ బ్యాంకులు కూడా ముందుకు రావటం లేదు అన్న విషయాన్ని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర పర్యటనకు వచ్చి గ్రామీణాభివృద్ధిపై, వ్యవసాయంపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించాలని కోరారు.

# తొలి ఏడాదిలో ఐదు లక్షల మందికి యువ వికాసం

మొదటి పేజీ తరువాయి...

అని వారు గుర్తించనున్నారు. ఏమైనా బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకుని చెల్లించకుండా డిఫాల్టర్లుగా మారినవారు ఎవరైనా జాబితాలో ఉన్నారా లేదా అని తేల్చే బాధ్యతలను బ్యాంకర్లకు అప్పగించారు. బ్యాంకర్ల నుంచి స్పష్టత వస్తే మండలాల వారీగా జాబితాలను రూపొందించి జిల్లా కమిటీకి ప్రతిపాదిస్తారు. అక్కడ కలెక్టర్ ఛైర్మన్‌గా, డీఆర్డీఓ కన్వీనర్‌గా ఉన్న జిల్లా కమిటీ లబ్ధిదారుల తుది జాబితాను రూపొందించనుంది. ఈ క్రతువు అంతా ఈ ఆదివారంలోగా పూర్తి కావాల్సిందే. అలా రూపొందించిన తుది జాబితాను జిల్లా ఇన్ ఛార్జి మంత్రి ఆమోదానికి పంపిస్తారు. అలా మంత్రి ఆమోదం అనంతరం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేయనున్నారు.



### తెలుగు రాష్ట్రాల్లో

## భారీ వర్షాలు

**అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక**

**విశాఖపట్టణం/ హైదరాబాద్ మే 21(నిఘా న్యూస్)** తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి. రానున్న ఐదు రోజుల పాటు కూడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. కోస్తా పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న ద్రోణి మరో 12 గంటల్లో అల్పపీడనంగా మారే అవకాశం ఉందని, 36 గంటల్లో అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని అంటున్నారు. రెండ్రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, మరో ఐదు రోజుల పాటు కూడా ఈదురుగాలులతో కూడా వర్షాలు పడనున్నాయని అధికారులు తెలిపారు. గంటకు 40 నుంచి 50 కిలో విరీటర్ల వేగంతో పలు జిల్లాలో వర్షం పడే అవకాశం ఉందంటున్నారు. పశ్చిమ, తూర్పు జిలాలకు భారీ వర్షాలు పడతాయని తెలిపారు. అటు తెలంగాణలోనూ పలు రాష్ట్రాల్లో కుండపోత వర్షాలు పడనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. 15 జిల్లాలకు భారీ వర్ష సూచన ఉందని అధికారులు వెల్లడిరచారు. హైదరాబాద్, నిజామాబాదు, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ, గద్వాల్, నగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌బాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారీ వర్షాలు కురవనున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ద్రోణి ప్రభావంతో తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉత్తర కర్నాటక-గోవా తీరాల వెంబడి తూర్పు మధ్య అరేబియా సముద్రంపైనున్న ఉపరితల ఆవర్తం నుంచి కోస్తాంధ్ర వరకు ద్రోణి సగటు సముద్రమట్టానికి 3.1 కిలోవిరీటర్ల వరకు విస్తరించి ఉందని.. ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంతాలు, పరిసరాలను అనుకొని ఉన్న దక్షిణ తెలంగాణపై ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 3.1 కిలోవిరీటర్ల విస్తరించి ఉందని వాతావరణశాఖ పేర్కొంది. ఈ క్రమంలో నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. భూపాలపల్లి, ములుగు, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 40-50 కిలోవిరీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని చెప్పింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో గంటకు 30-40 కిలోవిరీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన వానలు పడే అవకాశాలు న్నాయని చెప్పింది. గురువారం కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వానలుపడుతాయని తెలిపింది. కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని చెప్పింది. అలాగే, శుక్ర, శని, ఆదివారాల్లోనూ హైదరాబాద్ సహా ఉత్తర, దక్షిణ తెలంగా ణలోని పలు ప్రాంతాల్లో వానలు పడుతాయని వాతావరణశాఖ వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది.

# రాజీవ్ విగ్రహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కోరం



**ఇల్లందు, మే 21 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణం నందు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ఆధ్వర్యంలో మాజీ భారతదేశ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ 90వ దశకంలోనే భారతదేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని భారతదేశానికి తీసుకొచ్చారని. మన దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత వారికే దక్కుతుందన్నారు. అలాగే మన దేశంలో 18 సంవత్సరాలకే ఓటు హక్కును కల్పించిన గొప్ప వ్యక్తి రాజీవ్ గాంధీ అని. ఆయన అడుగుజాడల్లో మనమందరం నడవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజల కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా వదిలిన గొప్ప నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, పట్టణ కార్యదర్శి జాఫర్, కాంగ్రెస్ నాయకులు గూడా బాబురావు, పోషం మొగిలి, అడ్వకేట్ సర్నపాక సత్యనారాయణ, ఐ ఎన్ టి యు సి నాయకులు తమిదల నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# అల్లదుర్గం రాములుకు విప్లవ జోహార్లు



**ఇల్లందు, మే 21 (నిఘా న్యూస్):** సిపిఎం పార్టీ ఇల్లందు మాజీ పట్టణ కార్యదర్శి, కార్మిక ఉద్యమ నేత పార్టీ ఉద్యమ విస్తరణకు ఎనలేని కృషి చేసిన అల్లదుర్గం రాములు ద్వితీయ వర్ధంతి సందర్భంగా సిపిఎం ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో నివాళ్లు అర్పించడం జరిగింది. వారి చిత్ర పటానికి సిపిఎం జిల్లా నాయకులు అబ్దుల్ నబి, రాజమౌళి పూల మాల వేసి విప్లవ జోహార్లు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబి, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్‌లు మాట్లాడుతూ అల్లదుర్గం రాములు సింగరేణి ఉద్యోగిగా అటు కార్మిక ఉద్యమంలో క్రియాశీలక పాత్ర వహిస్తూ పార్టీని నిర్మించడంలోను కృషి చేసారని, పార్టీ, ప్రజా సంఘాల పిలుపులను జయప్రదం చేయడం కోసం రాములుతో పాటు తన సతీమణి కూడా అనేక కీలక భాద్యతలు వహించ్చారని అన్నారు. వారి ఆశయ సాధనకు పార్టీ సభ్యులు అందరు కృషి చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు, మాదారపు వెంకటేశ్వర్లు, పద్మ, రాజమౌళి, మహమూద్, సర్యనారాయణ కోరి, లక్ష్మణ్, వజ్జా సురేష్ లు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన మడుగు సాంబన్న



**ఇల్లందు, మే 21 (నిఘా న్యూస్):** ఇల్లందు మండలం సుదిమళ్ళ మాజీ సర్పంచ్ కల్తి పద్మ సోదరుడైన చీమల వెంకటేశ్వర్లు- మేఘన నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి- వెంకటలక్ష్మి దంపతులు. ఈ కార్యక్రమంలో వారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ సీఐ నర్సింహ రాజుకు డిజిపి ప్రశంసా పత్రం

**కూకట్, పల్లి మే 21 (నిఘా న్యూస్):** బాలానగర్ సీఐ నర్సింహ రాజు ఉత్తమ ఎస్ హెచ్ ఓ గా ఎంపికైన సందర్భంగా బుధవారం తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ ప్రశంసా పత్రంతో పాటు నగదు బహుమతిని అందుకున్నారు. ఈ సందర్భంగా బాలనగర్ ఎస్ హెచ్ ఓ నరసింహారాజు మాట్లాడుతూ తాను పోలీసు ఉద్యోగంలో చేరిన రోజు కంటే ఉత్తమ పోలీస్ అధికారిగా ఎంపికైనందుకు ఆనందంగా ఉందన్నారు. పోలీసు ఉద్యోగంలో చేరినప్పటి నుండి ప్రజల దైనందిన జీవితాల్లో వెలుగు చూడాలన్న ఉద్దేశంతో పోలీసు ఉన్నతాధికారుల ఆలోచనలు, సలహాలు తీసుకుంటూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తించడం మూలంగానే తనకు ఈ అవార్డు లభించిందన్నారు. తనకు సలహాలు ఇచ్చి ముందు నడిపించిన ఉన్నతాధికారులకు ప్రత్యేకించి ప్రజలకు ఈ అవార్డును అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ అవార్డుతో తనకు మరింత బాధ్యత పెంచిందని భవిష్యత్తులో సమాజా అభివృద్ధికి నా వంతు బాధ్యతగా పనిచేస్తానని స్పష్టం చేశారు. ఉత్తమ ఎస్ హెచ్‌ఓలో తొమ్మిదవ స్థానం లభించడం గర్వంగా ఉందన్నారు.



# ఆదర్శ కమ్యూనిస్టు నాయకుడు మందడపు

- తన కుటుంబం కంటే పోరాటానికే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చిన నాగేశ్వరరావు
- సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు
- మడుపల్లి సీపీఐ కార్యాలయంలో ఘనంగా మందడపు నాగేశ్వరరావు వర్ధంతి

**మధిర, మే 21(నిఘా న్యూస్):** ఆదర్శ కమ్యూనిస్టు, ప్రజానాయకుడు అమరజీవి కామ్రేడ్ మందడపు నాగేశ్వరరావు అని ఆయన సిద్ధాంతాలను సాధించడమే ఆయనకు నిజమైన నివాళి అని సిపిఐ మధిర మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు అన్నారు. బుధవారం మధిర మున్సిపాలిటీ పరిధి మడుపల్లి సిపిఐ కార్యాలయంలో మందడపు నాగేశ్వరరావు నాలుగవ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత నాగేశ్వరరావు చిత్రపటానికి సిపిఐ జిల్లా నాయకులు పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు, ఎంఏ రహీం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జల్లా బ్రహ్మం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఊట్ల కొండలరావు మాట్లాడుతూ మందడపు నాగేశ్వరరావు తన కుటుంబం కంటే పోరాటానికే ఎక్కువ ప్రాధాన్యమిచ్చారని తెలిపారు. మధిర ప్రాంతంలో అన్ని వర్గాల ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారిలో ఒక వ్యక్తిగా మెలిగిన వ్యక్తి నాగేశ్వరరావు అని కొనియాడారు. మల్లవరం ఎంపీటీసీగా గెలిచి అక్కడ ప్రజలకు సేవలు అందించాలన్నారు. మందడపు నాగేశ్వరరావు ఆదర్శవంతమైన రాజకీయాలను కొనసాగించారని ఈ ప్రాంత కమ్యూనిస్టులు ఆయన్ని స్పూర్తిగా తీసుకోవాలని ఆకాంక్షించారు. నాగేశ్వరరావు పదవుల కోసం కాకుండా సామాన్యుల కోసం పోరాడిన ప్రజానేత అని పేర్కొన్నారు. నాగేశ్వరరావు ఆశించిన మార్పులు సమాజంలో ఇంకా రాలేదని వాటికోసం పోరాడాల్సిన




అవసరం కమ్యూనిస్టు కార్యకర్తలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి మంగళగిరి రామాంజనేయులు, రైతు సంఘం మండల అధ్యక్షులు పంగా శేషగిరిరావు, అన్నవరపు సత్యనారాయణ, పూర్ణచంద్రరావు, సిపిఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు కాలనీ కమ్యూనిటీ భవన పనులు ప్రారంభం



**చిలుకానగర్, మే 21 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్లో సుమారు 39 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న బ్యాంక్ కాలనీ సంక్షేమ సంఘం మొదటి అంతస్తు స్లాబ్ పనులను బుధవారం అధికారులతో కలిసి కార్పొరేటర్ బన్నాల గీత పర్యవేక్షించారు. అనంతరం కార్పొరేటర్ బన్నాల గీత మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని దశలవారీగా తీర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని బ్యాంక్ కాలనీలోని సంక్షేమ సంగం మొదటి అంతస్తు స్లాబ్ నిర్మాణం పనులను పర్యవేక్షిస్తూ భవనాన్ని నిర్ణీత సమయంలో నిర్మించి కాలనీ అసోసియేషన్ సభ్యులకు అతి త్వరలో అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు. ప్రతి కాలనీలో బస్తీలో సంక్షేమ సంఘాల బలోపేతం ఎంతో అవసరమని ఈ సంక్షేమ సంఘాల ద్వారానే కాలనీలు అభివృద్ధికి దోహద పడతాయని ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య సంక్షేమ సంఘాల వారధిగా నిలుస్తుంటారని, వారి పాత్ర ఎంతో ఉంటుందని అన్నారు. అదేవిధంగా జిహెచ్ఎంసి ఎన్నికలలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ఒక్కొక్కటిగా తీర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని మా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్క కాలనీ వాసులకి ఇలా పనులు చేస్తూ రుణం తీర్చుకుంటున్నామని తెలిపారు. చిల్కానగర్ డివిజన్లో సుమారు 90 కోట్ల నిధులతో ఇప్పటివరకు అభివృద్ధి పనులు జరిగాయని చాలా సంతోషంగా ఉందని తెలుపుతూ ముఖ్యంగా అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులకు సహకరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు డీ. ఈ. వెన్నెల గౌడ్, ఏ.ఈ. రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ ,బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు బాణాల నారాయణరెడ్డి, కోకొండ జగన్, శ్యామ్, బ్యాంక కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ఎండీ. గఫూర్, మనోజ్, శ్రీనివాస్, సందీప్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్‌లో ఘనంగా రాజీవ్ వర్ధంతి వేడుకలు



**మల్లాపూర్, మే 21(నిఘా న్యూస్):** మల్లాపూర్‌లో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు జరిగాయి. రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనేనని అన్నారు. 18 ఏండ్లకే యువకులకు ఓటు హక్కును కల్పించారని తెలిపారు. దేశ యువతకి రాజీవ్ గాంధీ స్ఫూర్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పీ.జీ. సుదర్శన్ ఉమేష్ గౌడ్, సుదర్శన్, బాలరాజ్ గౌడ్ మక్తలా,రాజు గౌడ్, బాలరాజ్ గౌడ్, కోయలకొండ రాజేష్,కప్పర సాయి, మహేష్ నాయక్, వి.శ్రీనివాస్, మనోహర్,రూపేందర్ రెడ్డి, మల్లు, సంపత్, రింకు, రాహుల్, శేఖర్, శైలజ, సతీష్, సోనీ, నజమా, లక్ష్మి, ఇశ్రాతబానో, శ్రీనివాస్, యాసీన్, హరి, రఘుతోపాటు మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, బిసి, ఎస్ టి,ఎస్‌సి, బీసీ సెల్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వీధి దీపాల నిర్వహణలో కాంగ్రెస్ విఫలం



**అంబర్‌పేట, మే 21(నిఘా న్యూస్):** ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించడంలో, వీధి దీపాల నిర్వహణలో అధికారులు, కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బాగ్ అంబర్ పేట డివిజన్ బిజెపి మాజీ అధ్యక్షుడు చుక్క జగన్ ఆరోపించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత సంవత్సరం బోనాల పండుగ కంటే ముందు నుండి ఇప్పటివరకు దాదాపు సంవత్సర కాలంగా వీధి దీపాలను మరమ్మత్తుల చేపట్టే కాంట్రాక్టర్ కు ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయలేదని తెలిపారు. వీధి దీపాలు మరమ్మతులు చేసే కార్మికులకు నెలల తరబడి జీతాలు ఇవ్వకపోవడంతో వీధి దీపాలు మరమ్మత్తులు చేసే సిబ్బంది సమ్మెకు దిగడం జరిగిందన్నారు. సంవత్సరం కాలంగా 24 గంటలు వెలిగే లైట్లు వెలుగుతూనే ఉన్నాయని, వెలగనటువంటి వీధిలైట్లు మరమ్మతులకు నోచుకోకపోవడం లేదని పేర్కొన్నారు. బాగ్ అంబర్ పేట్ డివిజన్ లోని పలు బస్తీలలో, కాలనీలలో అంధకారంతో ప్రజలు అనేక ఇబ్బందులు అవస్థలు పడుతున్నారని తెలిపారు. మే మొదటి వారం నుండి కొత్త కాంట్రాక్ట్ వచ్చారని వీధి దీపాల మరమ్మత్తుల పనుల నిర్వహణ చూస్తారని చెప్పిన అధికారులు మాట తప్పారని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం స్పందించి వెంటనే వీధి దీపాల నిర్వహణ మొదలు పెట్టాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలను చేపడతామని ఆయన హెచ్చరించారు.

# దేశానికి టెక్నాలజీని పరిచయం చేసిన రాజీవ్ గాంధీ




**అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని**

**మధిర, మే 21(నిఘా న్యూస్):** భారతదేశానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేయడమే కాకుండా విప్లవాత్మక మార్పులకు నాంది పలికిన మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని అన్నారు. బుధవారం మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నవ భారత నిర్మాత,మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మల్లు నందిని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది స్వర్గీయ రాజీవ్ గాంధీ మాత్రమేనని అంతే కాకుండా అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారతదేశాన్ని నిలిపిన ఘనత కూడా రాజీవ్ గాంధీదే నని గుర్తు చేశారు. ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసి విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని అన్నారు. దేశ యువతను సాంకేతిక రంగం వైపు మళ్ళించమే కాకుండా ప్రపంచ దేశాల ప్రముఖ కంపెనీలకు భారతీయులనే సీఈవోలుగా ప్రాతినిధ్యం వహించే స్థాయికి భారతదేశాన్ని ముందకు నడిపించారని అన్నారు. నేటి యువత రాజీవ్ గాంధీ ఆశయాలను అందిపుచ్చుకొని ఆ దిశగా అడుగులు వేస్తూ రాజీవ్ గాంధీ కలలను సాకారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి,సూరంశెట్టి కిశోర్,మిరియాల వెంకటరమణ గుప్తా,చావా వేణు,రంగా హనుమంతరావు,తూమాటి నవీన్ రెడ్డి,అద్దంకి రవికుమార్,కర్ణాటి రామారావు,పాటిబండ్ల సత్యంబాబు, పారుపల్లి విజయ్ కుమార్,తలుపుల వెంకటేశ్వర్లు,ఎస్ కె జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబర్ పేటలో భారీ వర్షం

## సిబ్బందితో కలిసి సహాయక చర్యల్లో పాల్గొన్న ట్రాఫిక్ సిఐ సుధాకర్ రావు



**అంబర్‌పేట, మే 21(నిఘా న్యూస్):** అంబర్ పేటలో గురువారం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం ఒంటి గంటన్నరకు ప్రారంభమైన వర్షం సాయంత్రం వరకు కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయ మయ్యాయి. భారీ వర్షానికి మూసారాంబాగ్ బ్రిడ్జిని వరద నీరు ముంచెత్తింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అంబర్ పేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రావు సిబ్బందితో కలిసి వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఇన్స్పెక్టర్ స్వయంగా సిబ్బందితో కలిసి బ్రిడ్జ్ పై నుండి వరద నీరు సవ్యంగా వెళ్లేలా చర్యలు తీసుకున్నారు.

# చర్చి గల్లీని ముంచెత్తుతున్న వరద నీరు



**అంబర్‌పేట, మే 21(నిఘా న్యూస్):** ప్రతిసారి వర్షం పడినప్పుడు గోల్నాక చర్చి గల్లీని వరద నీరు ముంచెత్తుతుంది. అంబర్ పేట నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ చర్చి గల్లీ నుండి వరద నీరు వెళ్లే మార్గాలను పూర్తిగా మూసి వేశాడు. దీంతో వర్షం వచ్చిన ప్రతిసారి మోకాలిలోతు నీరు చర్చి గల్లీలోని రోడ్డుపై నిలుస్తోంది. భారీ వర్షం వచ్చినప్పుడు ఎండలోకి సైతం వరద నీరు వచ్చి చేరి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యపై జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్-16 ఇంజనీరింగ్ విభాగం అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని బస్తీ వాసులు ఆరోపిస్తున్నారు. వర్షం తగ్గిన తర్వాత కూడా దాదాపు రెండు మూడు రోజులు వరద నీరు రోడ్డుపైనే నిలుస్తూ దుర్గంధం వస్తుందని, దోమలు వృద్ధి చెందుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి

## మంచినీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టండి

## వాటర్ వర్క్స్ ఎండిని కోరిన కాంగ్రెస్ కార్పొరేటర్లు



**ఉప్పల్, మే 21 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గంలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి శాశ్వత చర్యలు చేపట్టాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి కోరారు. అదేవిధంగా నియోజకవర్గంలో మంచినీటి సమస్య రాకుండా కావాల్సిన ముందస్తు చర్యలను సైతం చేపట్టా లన్నారు. పరమేశ్వర్ రెడ్డి నియోజకవర్గంలోని కార్పొరేటర్ లతో కలిసి వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి ని కలిసి నియోజక వర్గంలో డ్రైనేజీ, మంచినీటి సమస్యలను వివరించారు. ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని ఉప్పల్, కాప్రా సర్కిళ్ల పరిధిలోని కాలనీలలో డ్రైనేజీ సమస్య ఇటీవల తీవ్రమైనదని పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ సమస్య పరిష్కారానికి ఎప్పటికప్పుడు డ్రైన్లను క్లీన్ చేయాలని కోరారు. సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలను చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పర్యవేక్షించిన జోనల్ కమిషనర్



**రామంతపూర్, మే 21 (నిఘా న్యూస్):** రామంతపూర్ డివిజన్ వివేక్ నగర్, శాంతినగర్, ఇంద్రానగర్ ప్రాంతాలలో యుద్ధప్రాతి అధికంగా కొనసాగుతున్న అభివృద్ధి పనులను రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు చొరవతో 1.40లక్షలతో బాక్స్ డ్రైన్, సిసి రోడ్స్, వేయిస్తున్న సందర్భంగా ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌తో కలిసి కార్పొరేటర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పనులలో ఎలాంటి నాణ్యత లోపం లేకుండా ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, ఈ.ఈ. హరిలాల్, డి.ఈ నాగమణి, ఏఈ శ్వేతాశ్రీ, డి.ఈ. చందన, వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్, బిజెపి నాయకులు బండారు వెంకట్రావు, రేవు నరసింహ కురుమ, ఉలుగొండ నారాయణదాసు, అశోక రాజా, మురళీధర్ చారి, పడిగం నాగేష్,జగదీష్ కాలనీ వాసులు పాల్గొన్నారు.



ఫతేనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి క్రాంతి ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్, నవజీవన్ నగర్ కాలనీ జనరల్ సెక్రెటరీ ఆర్కే రాజు పటేల్, శివాలయం చైర్మన్ నర్సింగ్ ముదిరాజ్, రాము ముదిరాజ్ ,కంచి రాజ్ కుమార్, ప్రమోద్, బాల్రాజ్, నగేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

- కూకట్‌పల్లి, మే 21 (నిఘా న్యూస్):



హిమాయత్ నగర్ డివిజన్ లోని పలు ప్రాంతాల్లో దోమల నివారణ కోసం జిహెచ్ఎంసి ఎంటామాలోజీ విభాగం సిబ్బంది బుధవారం ఫాగింగ్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ పర్యవేక్షణలో ఫాగింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ దుర్గా ప్రసాద్, ఏఈ అంబికా, సూపర్వైజర్ అజయ్ బిండియా జైస్వాల్, సుజాత పూర్ణిమ, సందీప్, హితేష్, మన్సూర్, కొండహా, శానవాజ్ అనూష తదితరులు పాల్గొన్నారు.

- హిమాయత్‌నగర్, మే 21(నిఘా న్యూస్):

## జర్నలిస్ట్ సత్తార్ కుటుంబాన్ని పరామర్శించిన పరమేశ్వర్ రెడ్డి



**రామంతాపూర్, మే 21 (నిఘా న్యూస్):** అనారోగ్యంతో మృతి చెందిన జర్నలిస్టు, రామంతాపూర్ ఇందిరానగర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సత్తార్ కుటుంబాన్ని పరమేశ్వర్ రెడ్డి పరామర్శించారు. అబ్దుల్ సత్తార్ సోమవారం మృతి చెందిన విషయం తెలిసిందే. దీంతో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తోఫిక్, వల్లపు శ్రీకాంత్ యాదవ్, గరిక సుధాకర్, నామ్ రాజీ రెడ్డి, బొక్క సురేష్, షాగ శ్రీధర్ భాస్కర్, జిల్లు, జంగయ్య, సతీష్ గౌడ్ తో కలిసి బుధవారం అబ్దుల్ సత్తార్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పారు.

## మండల సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నిక



**మనోహరాబాద్, మే 21 (నిఘా న్యూస్):** మనోహరాబాద్ మండల సమైక్య కార్యాలయంలో నూతన ఎన్నికల సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో ముఖ్యంగా మండల సమైక్య కార్యవర్గాన్ని ఎన్నిక చేసుకునే ప్రక్రియ కొనసాగింది. నూతన అధ్యక్షురాలుగా బి లత, కార్యదర్శి పి రాణి, కోశాధికారి కె సువార్త, ఎన్నుకోవడం జరిగింది, నూతనంగా ఎన్నికైన సభ్యులు ఈ అవకాశం కల్పించినందుకు ఎన్నుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామన్నారు, ఈ కార్యక్రమంలో ఏపీఎం, సిసిలు, గ్రామ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివి

### కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్



**మల్కాజిగిరి, మే 21 (నిఘా న్యూస్):** దివంగత రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవ మరువలేమని కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ అన్నారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు ఆదేశాల మేరకు బుధవారం గౌతంనగర్ డివిజన్లో నిర్వహించిన రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వారు రాజీవ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దివంగత రాజీవ్ గాంధీ ప్రధానిగా పని చేసిన సమ యంలో పేద, మధ్య తరగతి ప్రజల కోసం అనేక సంస్కర ణలు తీసుకుని వచ్చి, వాటిని విజయవంతంగా అమలు చేసి దేశ ప్రజల మన్ననలు పొందిన నాయకుడని ఆయన చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, శ్రీరామ్, శ్రీను, యాది, రాణి, ఆశ, మహిళా నాయకురాళ్ళు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద భారీ బందోబస్తు

### నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట, మే 21 (నిఘా న్యూస్):** మే 22 నుండి 29 వరకు నారాయణపేట జిల్లా పరిధిలోని 11పరీక్ష కేంద్రాలలో నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం నుండి సాయంత్రం వరకు భారతీయ నాగరిక్ సురక్షా సంహిత అమలులో వుంటుందని ఎస్పీ యోగేష్ గౌతమ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఊరేగింపులు, దర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తుతో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ఏసిపిని అభినందించిన రాష్ట్ర డిజిపి జితేందర్

### డిజిపి అభినందనలు సంతోషాన్ని కలిగించాయి : ఏసిపి రంగస్వామి



**షాద్‌నగర్, మే 21(నిఘా న్యూస్):** ఓ హత్య కేసులో మిస్టరీని చేదించి కేసును కొలిక్కి తెచ్చిన నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఏసిపి రంగస్వామిని స్వయాన రాష్ట్ర డిజిపి జితేందర్ అభినందించారు. షాద్ నగర్ డివిజన్ పరిధిలోని కద్తాల పోలీస్ స్టేషన్లో జరిగిన ఓ హత్య కేసును ఎసిపి రంగస్వామి బృందం దర్యాప్తు జరిపారు. కద్తాల అప్పటి సీఐ శివ ప్రసాద్, ఎస్సై వరప్రసాద్, హెూంగార్డు పాండు నేతృత్వంలోని బృందాన్ని డీజీపీ జితేందర్ గురువారం అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని అంద జేశారు. కద్తాల పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 130/24 కేసులో సెక్షన్లు 302, 202, 364, 120బి ఐపీసీ మరియు ఎస్సీ, ఎస్టీ చట్టంలోని 3(2) వి పలు సెక్షన్ల కింద నమోదైన కేసులో ఈ దారుణ హత్య కేసును పరిష్కరించడంలో ఏసీపీ రంగస్వామి బృందం అత్యంత కీలకంగా వ్యవహరించారు. కేసుకు సంబంధించి ఎంతో అంకితభావంతో దర్యాప్తు జరిపి, కేసులో పురోగతి పట్ల కృషి చేసినందుకు రాష్ట్ర డిజిపి అభినందిస్తూ రివార్డును అందజేశారు. అదేవిధంగా వృత్తి నైపుణ్యం న్యాయం పట్ల నిబద్ధతను పరిగణలోకి తీసుకొని ఎసిపి రంగస్వామిని అభినందించారు. షాద్ నగర్ ఎసిపిగా పనిచేసిన రంగస్వామి ఇటీవలే జరిగిన సాధారణ బదిలీల్లో డిజిపి కార్యాలయానికి ఆయన రిపోర్ట్ చేశారు. ప్రస్తుతానికి ఏసీపీ రంగస్వామి ఇంకా రిలీవ్ కాలేదు. బదిలీ సమయంలో రంగస్వామి ఈ అవార్డును సాక్షాత్తు డిజిపి జితేందర్ చేతుల మీదుగా అందుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తన బదిలీ తర్వాత ఇలాంటి అత్యున్నత అభినందనలు రావడం ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఏసీపీ రంగస్వామి మీడియాకు తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలను ప్రోత్సహించాలి

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ



**వికారాబాద్, మే 21 (నిఘా న్యూస్):** గర్భిణీ స్త్రీలందరి ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రులలోనే జరిగేలా గర్భిణీ స్త్రీలకు, వారి కుటుంబ సభ్యులకు చైతన్య పరచాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ, డాక్టర్లకు వైద్య సిబ్బందికి సూచించారు. పర్యవేక్షణలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ వికారాబాద్ జిల్లా పరిధిలోని రామయ్య గూడ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సందర్శించి, ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలను అనుసరించి డాక్టర్ సౌమ్యతో చర్చించారు. ఓపి వైద్య విభాగంలో అనారోగ్య సమస్యలతో ప్రజలు ఎంతమంది వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వివిధ వైద్య సేవలకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించారు. ఆరోగ్య మహిళ, మాతా శిశు సంరక్షణ, వ్యాధి నిరోధక టీకాల వివరాల రిజిస్టర్, ఫార్మసీ, ల్యాబ్ రిజిస్టర్, తదితర రిజిస్టర్లను పరిశీలించారు. ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులపై ఇంకా నమ్మకం పెరిగేలా కృషి చేయాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య ఉప విస్తరణ అధికారి వి. శ్రీనివాసులు, సామాజిక ఆరోగ్య అధికారి మురళి, స్టాఫ్ నర్స్ దేవరాణి, ఫార్మసిస్ట్ శోభ, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

# భారత్‌కు ఐటీ రంగాన్ని పరిచయం చేసిన రాజీవ్ గాంధీ

### కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు : నిమ్మ అశోక్ రెడ్డి



**అల్వాల్, మే 21(నిఘా న్యూస్):** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆనాడే భారత దేశంలో ఐటీ రంగాన్ని తీసుకుని వచ్చిన గొప్ప నాయకుడు అని కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి అన్నారు. బుధవారం దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా అల్వాల్ రాజీవ్ సర్కిల్ వద్ద ఆయన విగ్రహాని కి కాంగ్రెస్ నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివా ళులర్పించారు. ఈ సందర్భం గా నిమ్మ అశోక్ రెడ్డి మాట్లా డుతూ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి అంద జేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. భారతదేశానికి ఐటీ రంగాన్ని తెచ్చిన మొట్ట మొదటి వ్యక్తి రాజీవ్ గాంధీ అని తెలిపారు. ఆనాడే రాజీవ్ ముందు చూపుతో దేశా అభివృద్ధికి విశేషంగా కృషి చేశారన్నారు. తన హయంలో పేద, బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సు కొరకు ప్రవేశపెట్టిన పలు అభివృద్ధి, సంస్కరణలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు లక్ష్మీకాంతరెడ్డి, సివిల్ యాదగిరి, సూర్య కిరణ్, బొబ్బిలి సురేందర్ రెడ్డి, కొండల్ రెడ్డి, ఉదయ్ కుమార్, సంజీవ్ కుమార్, కృష్ణగౌడ్, భాస్కర్, శేఖర్, నాగేశ్వరరావు, బల వంతరెడ్డి, నరసింహారెడ్డి, రాజేందర్, దిడ్ల స్వామి, వివిరావు, శకుంతల నాయుడు, వీనస్ మేరీ, రమేష్,బబిత, నిర్మల, రమాదేవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ ఎస్సై శివానందంకు ప్రశంసా పత్రం



**తూప్రాన్, మే 21 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ ఎస్ఐ శివానందం తను బాధ్యత వహించిన నాటి నుండి క్రిమినల్, సివిల్ కేసుల యందు తాను తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ లా అండ్ ఆర్డర్ ను గాడిలో పెడుతూ పెండింగ్ కేసుల విషయంలో వారికి కౌన్సిలింగ్ ఇస్తూ ఇరు వర్గాలను నెప్పిస్తూ వారికి కావలసిన రీతిలో రాజీ కుదురుచడం లాంటివి చేస్తూ కేసులను తగ్గించారు. చాకచక్యంగా విధి నిర్వహణలో లోపాలు లేకుండా చేయడం, అర్ధ రాత్రి సమయంలో యువకులు ఆరు బయట దాబాల వద్ద తిరగడానికి గమనించి వారికి కావాల్సిన రీతిలో కౌన్సిలింగ్ ఇస్తూ యువకులకు చేదోడు వాదోడుగా నిలిచి బాసటనిచ్చారు. తను చేస్తున్న సేవను గుర్తిస్తూ మెదక్ జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్ వారికి ప్రశంస పత్రాన్ని అందించారు. ఇందులో తూప్రాన్ డి.ఎస్.పి వెంకట్ రెడ్డి పోలీస్ అధికారులు ఉన్నారు.

# రాజన్న గోశాలకు పశుగ్రాసం అందజేసిన రైతన్నలు



**ముస్తాబాద్, మే 21(నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన రైతులు అక్కరాజు పర్శరాములు, రేపాక బాల్ నర్స్, బోయ రాజేశం, మాచర్ల నర్సయ్య, మాచర్ల వెంకటేష్ ,జంగ నాంపల్లి, సూర రాజు,మామిండ్ల వేణు,గంగాల శ్రీనివాస్ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా గడ్డి మోపులను సేకరించి 8 ట్రాక్టర్ల పశుగ్రాసాన్ని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం గోశాలకు పశుగ్రాసాన్ని (వరిగడ్డి)తరలించడం జరుగుతుందని రైతులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోతుగల్ మాజీ సర్పంచ్ తన్నీరు గౌతమ్ రావు పాల్గొని కొబ్బరికాయ కొట్టి ట్రాక్టర్లను తరలించడానికి సిద్ధంగా ఉంచారు. ఆవులకు పశుగ్రాసం పంపించడం పట్ల రైతులను గౌతమ్ రావు అభినందించారు. అక్కరాజు పరుశరాములు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుండి (వరిగడ్డి) పశుగ్రాసాన్ని వేములవాడ గోశాలకు తరలిస్తున్నామని తెలిపారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులు మా ఊరి ప్రజలందరిపై ఉండి వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండేలా దేవుని దీవెనలు ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి హనుమంతు, తలారి అశోక్, పారిపెల్లి శ్రీనివాస్, మైసరావు, కేంగరుల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



హైదర్ నగర్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు విమల దేవి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం ఆమె పుట్టినరోజు సందర్భంగా శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ, స్థానిక డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ లు తమ కార్యాలయాలలో శాలువా కప్పి సన్మానించి మాట్లాడుతూ కష్టపడి పని చేసే స్వభావం గల నాయకురాలు విమల అని,ప్రజా సేవకురాలు అని కొనియాడారు. కార్యక్రమంలో కార్యకర్తలు మహిళలు స్థానికులు పాల్గొన్నారు.

- కూకట్‌పల్లి, మే 21 (నిఘా న్యూస్):



గోల్నాక డివిజన్‌లో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో చేపడుతున్న వరద నీటి కాలువల డీసిల్టింగ్ పనులను పర్యవేక్షించిన బీఆర్ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్ తదితరులు.

- అంబర్‌పేట, మే 21(నిఘా న్యూస్):

## శోభ యాత్రను విజయవంతం చేద్దాము

### వాల్ పోస్టర్ బైక్ స్టిక్కర్ విడుదల చేసిన బజరంగ్ దళ్ నేతలు



**షాద్‌నగర్, మే 21(నిఘా న్యూస్):** విశ్వ హిందూ పరిషత్ – బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శ్రీ వీర హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా శోభ యాత్ర ఆహ్వానము నెల్లి శ్రీవర్ధన్ రెడ్డికి అందించారు.ఈ సందర్భముగా బైక్ స్టిక్కర్, వాల్ స్టిక్కర్‌ను వారికి అందించారు. ఈ సందర్భముగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ హనుమాన్ శోభయాత్ర షాద్ నగర్ పట్టణంలో ఈనెల 22న గురువారం కన్యక పరమేశ్వరి దేవాలయం నుండి పెద్ద జానంపేట శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం వరకు నిర్వహించడం జరుగుతుంది. కావున హిందూ బంధువులు అందరూ అధిక సంఖ్యలో తరలి వచ్చి హిందూ ఐక్యతను చాటగలరని కోరారు. ఈ కార్యక్రమములో జిల్లా సురక్ష ప్రముఖ్ ప్యాట వంశీ ప్రఖండ సంయోజక్ రోళ్ల గిరి విహెచ్ పి.హన్మంత్ రెడ్డి, పట్టణ సంయోజక్ వినయ్ కుమార్ పట్టణ కార్యదర్శి వాద్యాల హృషీకేశ్ పట్టణ కోశాధికారి దిలీప్ రెడ్డి హిందూవాహిని పట్టణ అధ్యక్షులు రాఘవేందర్ కో కన్వీనర్ ఉడుత అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా క్షేత్రంలో దివ్య మూర్తులకు ప్రాణప్రతిష్ట

### శ్రీగురుపీఠం ట్రస్టు ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్



**శివ్వంపేట, మే 21 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా శివంపేట మండలం గూడూరులో నిర్మించిన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి కలియుగ దత్తావతారుల ఆలయం, ఆదివృక్షాల పంచవటి, శ్రీ షిరిడి సాయిబాబా క్షేత్రంలో దివ్యమూర్తుల ప్రాణప్రతిష్ట వేడుక వచ్చే నెల మూడు, నాలుగు, ఐదు తేదీలలో జరగనుంది. ఈ వేడుకలకు హాజరు కావాల్సిందిగా శ్రీ షిరిడి సాయి అంకిత భక్తులు, సాయి ఉపాసకులు మైనంపాటి ప్రసాద్ ను శ్రీగురుపీఠం ట్రస్టు ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ దేశంలోనే ప్రప్రథమంగా అరుదైన గురు ప్రాశస్త్యంతో కూడిన ఆలయాన్ని నిర్మించడం సంతోషం కలిగించిందన్నారు. శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పరంపర గురువుల ఆలయాన్ని నిర్మించిన శివ కుమార్ గౌడ్, రమాదేవి దంపతులు ధన్యులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మారెళ్ళ మోహన్ రావు, సాయి దర్బార్ సేవాసభ్యులు మారెళ్ళ వీరభద్రరావు శ్రీ గురు పీఠం సేవా సభ్యులు రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను కలిసిన ఉద్యమకారుడు కృష్ణ

**నల్గొండ, మే 21(నిఘా న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును, సూర్యాపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి నల్లగొండకు వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలసిన ఉస్మానియా యూనివర్సిటీ మలి దశ తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ వల్లమల్ల కృష్ణ.



### నియోజకవర్గాల... పునర్విభజన జరిగితే..

# రేసులో టిడిపి, వైసిపి ఎమ్మెల్యేలు..!


టిడిపి సీనియర్ నాయకుడు మూలే రామేశ్వర్ రెడ్డి

**కొలిమిగుండ్ల, మే 19 (నిఘా న్యూస్):** 2026వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ లో నియోజకవర్గాల పునర్విభజన జరిగితే నంద్యాల జిల్లాలో కోయిలకుంట్ల నియోజకవర్గంగా నూతన నియోజకవర్గం ఏర్పాటు అవుతుందని కోవెలకుంట్ల, అవుకు, సంజామల, కొలిమిగుండ్ల మండలాలలో విస్తృతంగా ప్రజల్లో చర్చ జరుగుతున్నది. అందరూ అనుకున్నట్లుగా నియోజకవర్గాల పునర్విభజన జరిగితే కోయలకుంట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థులుగా పలువురు ఆశావాహులు ఇప్పటినుండి తమ వ్యూహాలకు పదును పెట్టి నిత్యం ప్రజలతో మమేకమై ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేసి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని కొందరు నాయకులు తహతహలాడుతున్నారు. కొలిమిగుండ్ల మండలం గోరుమానుపల్లె గ్రామానికి చెందిన మూలే రామేశ్వర్ రెడ్డి, గత 30 సంవత్సరాల నుండి రాజకీయాలలో ఉంటూ తమదైన స్టైల్ లో సభలలో ప్రసంగాలను వినిపిస్తూ ఉంటారు. ఎర్రబోతుల వెంకటరెడ్డి వర్గీయుడుగా రామేశ్వర్ రెడ్డి ఉంటూ మొదటిసారిగా గోరుమానుపల్లె గ్రామ సర్పంచ్ గా రామేశ్వర్ రెడ్డి పనిచేశారు. ఆ తర్వాత మాజీ ఎమ్మెల్యే చల్లా రామకృష్ణారెడ్డి అనుచరుడిగా రామేశ్వర్ రెడ్డి పనిచేశారు. ప్రస్తుతం గత 13 సంవత్సరాల నుండి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అనుచరుడుగా ఉంటూ అంచెలంచెలుగా రాజకీయంగా ఎదుగుతూ ప్రస్తుతం కొలిమిగుండ్ల మండల టిడిపి అధ్యక్షుడిగా మూలే రామేశ్వర్ రెడ్డి పనిచేస్తున్నారు. ఈయనకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండదండలు, ప్రస్తుత మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అండదండలు పుష్కలంగా ఉన్నాయి. మూలె రామేశ్వర్ రెడ్డి ఆర్థికంగా బలమైన నేత అని నియోజకవర్గం అంతా చర్చించుకుంటున్నారు. ఈనెల 19న అంటే సోమవారం నాడు కోయిలకుంట్ల పట్టణంలో జరిగిన మినీ మహానాడు సభలో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని టిడిపి కార్యకర్తల మధ్యన వారిని మూలె రామేశ్వర్ రెడ్డి పొగడ్తలతో ముంచేత్తారు. రానున్న రోజుల్లో నియోజకవర్గాలు పునర్విభజన జరిగితే కోవెలకుంట్ల నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మూలే రామేశ్వర్ రెడ్డి పోటీ చేసే ఆలోచనలో ఉన్నట్లు కోవెలకుంట్ల, సంజామల, అవుకు, కొలిమిగుండ్ల మండలాలలో ఉన్న ప్రజలు విస్తృతంగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికే మూలే రామేశ్వర్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కోయిలకుంట్ల టిడిపి ఎమ్మెల్యే టికెట్ తనకు కేటాయించాలని చర్చించినట్లు నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. కోయిలకుంట్ల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మూలే రామేశ్వర్ రెడ్డి రేసులో ఉంటాడని నాలుగు మండలాల ప్రజలు చర్చించుకుంటున్నారు. కోవెలకుంట్ల వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే చల్లా రామకృష్ణారెడ్డి కోడలు చల్లా శ్రీలక్ష్మి రేసులో ఉన్నట్లు నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. చల్లా శ్రీలక్ష్మి ప్రస్తుతం అవుకు మండల జడ్పిటిసి సభ్యురాలుగా ప్రజలకు సేవలు అందిస్తున్నది. చల్లా శ్రీలక్ష్మికి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అండదండలు ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయి. కోవెలకుంట్ల, అవుకు, సంజామల, కొలిమిగుండ్ల మండలాలలో చల్లా శ్రీలక్ష్మి నిత్యం ప్రజల్లో తిరుగుతూ నన్ను ఆశీర్వదించాలని ఆమె ఇప్పటినుండి ప్రజలను కోరుతూ ఉండడంతో వైసీపీ తరపున కోయిలకుంట్ల ఎమ్మెల్యే అభ్యర్థిగా చల్లా శ్రీలక్ష్మి రేసులో ఉన్నట్లు ప్రజలు విపరీతంగా చర్చించుకుంటున్నారు. చల్లా శ్రీలక్ష్మి నిత్యం ప్రజల్లోకి వెళుతూ తన మామ చల్లా రామకృష్ణారెడ్డి, తన భర్త చల్లా భగీరథ రెడ్డి పేరు చెప్పుకొని ప్రజల్లోకి దూసుకెళుతున్నది. ఎక్కడ శుభకార్యం జరిగిన చల్లా శ్రీలక్ష్మి అక్కడ ప్రత్యక్షమై నూతన వధూవరులను ఆశీర్వదించి ప్రజలతో మమేకమవుతున్నది. కోయిలకుంట్ల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రేసులో మూలే రామేశ్వర్ రెడ్డి, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రేసులో చల్లా శ్రీలక్ష్మి పోటీ చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రజలు విపరీతంగా చర్చించుకుంటున్నారు. ఎవరు ఏ పార్టీ తరపున పోటీ చేస్తారో చూడాలంటే ఖచ్చితంగా నియోజకవర్గాల పునర్విభజన జరిగితేనే వీరు పోటీ చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని నాలుగు మండలాల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎవరు ఏ పార్టీ తరపున పోటీ చేస్తారో చూడాలంటే 2026 చివరి వరకు వేచి చూడాల్సిందేనని ప్రజలు అంటున్నారు.


అవుకు మండల జడ్పిటిసి సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మి



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఏ ఎం ఆర్ ఫంక్షన్ హాల్ లో బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు మెరుగు అంజాగౌడ్ కూతురు వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి. వీరితో పాటు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

- ముస్తాబాద్ మే 21(నిఘా న్యూస్)

## నేడు చిత్తూరులో టీడీపీ జిల్లా మహానాడు

### కడప వేదికగా జరుగనున్న మహానాడు విజయవంతంపై చర్చ



**చిత్తూరు, మే 21(నిఘా న్యూస్):** ఈ నెల 22న చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి పార్లమెంట్ జిల్లా స్థాయి మహానాడు సన్నాహక సమావేశాన్ని నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి. బుధవారం చిత్తూరు జిల్లా టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు సి.ఆర్ రాజన్,టీడీపీ పార్లమెంటరీ డిప్యూటీ ఫ్లో లీడర్,చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు. చూడా ఛైర్పర్సన్ కఠారి హేమలత. జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిట్టిబాబు నాయుడు, పార్టీ కార్యాలయం కార్యదర్శి మోహన్ రాజ్ పార్టీ సీనియర్ నేతలు చంద్ర ప్రకాష్ తదితరులు సమావేశమై మహానాడు నిర్వహణపై చర్చించారు. అదే సమయంలో కడప వేదికగా జరుగనున్న మహానాడు మహాసభలను విజయవంతం చేసే అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు. చిత్తూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగే మహానాడులో తీసుకున్న నిర్ణయాలు, తీర్మానాలను తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి నివేదించే విషయాన్ని కూడా ఈ సందర్భంగా చర్చించుకున్నారు. పార్టీ శ్రేణులంతా ఐక్యమత్యంగా పనిచేసి చిత్తూరు టిడిపి కార్యాలయంలో తలపెట్టిన పార్లమెంటు స్థాయి మహానాడు సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇదే స్ఫూర్తితో కడపలో జరిగే మహానాడును కూడా విజయవంతం చేయడంలో చిత్తూరు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కీలక భూమిక పోషించాలని నిర్ణయించారు.

## వరంగల్‌లో రాజీవ్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం






**వరంగల్, మే 21 (నిఘా న్యూస్):** నవ భారత నిర్మాత రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నందు నేషనల్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉదయ్ భాను, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ ఆదేశాల మేరకు వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ ఆధ్వర్యంలో సుమారు 60 మందితో నిర్వహిస్తున్న మెగా రక్తదాన శిబిరాన్ని స్థానిక వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం రక్తదానం చేసిన వారిని అభినందించి ప్రశంస పత్రాలను అందజేసిన ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు, యూత్ అధ్యక్షుడు తదనంతరం తలసేమియా వ్యాధితో బాధపడుతు చికిత్స పొందుతున్న వారిని సందర్శించి వారికి మనోధైర్యం కల్పించిన ఎమ్మెల్యే నాగరాజు అదేవిధంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర సభ్యుడు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈవీ శ్రీనివాస్ వివాహ వార్షికోత్సవ సందర్భంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర సభ్యుడు ఈవి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అశ్విన్ రాథోడ్, రమాకాంత్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ నేహాల్, వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చెవ్వ శివరామకృష్ణ, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుల పవన్ కళ్యాణ్, జిల్లా, మండల, డివిజన్, గ్రామ యూత్ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు గీత కార్మికుడు మృతి



**ముస్తాబాద్, మే 21(నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన పెద్దూరి బలరాం అనే గీత కార్మికుడు మంగళవారం ఉదయం పూట కల్లు గీసేందుకు ఇంటి నుండి వెళ్ళాడు. గ్రామ శివార్‌లోని యాపకాయల మైసయ్య పొలం వద్ద బలరాం తాడిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాస్తు కాలుజారి తాడిచెట్టు పైనుండి కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కొడుకు పెద్దూరు సంజయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ ప్రారంభించామని హెడ్ కానిస్టేబుల్ భూమయ్య తెలిపారు కాగా మృతునికి ముగ్గురు కొడుకులు ఉన్నారు.

## మేడ్చల్‌లో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



**మేడ్చల్, మే21 (నిఘా న్యూస్):** రాజీవ్‌గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని మేడ్చల్ మున్సిపాలిటీ, మేడ్చల్ పట్టణంలోని వివేకానంద చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు. దేశం కోసం తన ప్రాణాలను అర్పించి దేశ ప్రజల గుండెల్లో చిరకాలంగా నిలిచిన ఘనత మహనీయుడు రాజీవ్ గాంధీకే సొంతమని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మేడ్చల్ పట్టణ మాజీ ఉప సర్పంచ్ మర్రి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ఉదండపురం సత్యనారామణ, తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యూ ఐ ప్రధాన కార్యదర్శి మామిండ్ల రాహుల్ యాదవ్, మేడ్చల్ జిల్లా ఓబిసి సెల్ అధ్యక్షులు గువ్వ రవి ముదిరాజ్, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెర్వుకొమ్ము శేఖర్ గౌడ్, వరదా రెడ్డి, కనకాల శివ కుమార్(బిపిటి రాజు), చీర్ల రమేష్ కురుమ, సద్ది సుదర్శన్ రెడ్డి, దుర్గం వెంకటేష్ ముదిరాజ్, కాలేరు శ్రీకాంత్ వంజరి, టైలర్ రాజు గౌడ్, నాగేష్, వేముల రంజిత్ రెడ్డి, ఆశిష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజీవ్ వర్ధంతి



- పూలమాలవేసి నివాళులర్పించిన
- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, మే 21 (నిఘా న్యూస్):** మాజీ భారత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరచిపోలేనివని 60 ఏండ్ల కాంగ్రేస్ పాలనలో పేదలకు ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రేస్ పార్టీకే దక్కిందని స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మైలార్దేవపల్లి డివిజన్ అధ్యక్షుడు ఎన్. ధనుంజయ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వర్ధంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, స్థానిక శాసనసభ్యులు టీ. ప్రకాష్ గౌడ్, ముఖ్యఅతిథిగా పాల్గొని, రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రేస్ ప్రభుత్వ హయాంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసి పేదల గుండెల్లో చిరస్తాయిగా రాజీవ్ గాంధీ సుస్థిర స్థానం సంపాదించు కొన్నాడని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలకోసం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కకరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి చేరేలా పార్టీ నేతలు కార్యకర్తలు కృషి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో మైలార్దేవపల్లి డివిజన్ అధ్యక్షుడు ఎన్ ధనుంజయ, రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొక్క ప్రభాకర్ రెడ్డి, నాయకులు సామా ఇంద్రపాల్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు ఎండి ఖలేద్, డివిజన్ అధ్యక్షుడు ఎండి. ఇస్మాయిల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ గౌడ్, పలుగుచెరువు మహేష్, రగడపల్లి శ్రవణ్, పార్టీ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నెట్ బాల్ టోర్నమెంట్‌లో సెయింట్ జోసెఫ్ విద్యార్థుల ప్రతిభ

### సబ్ జూనియర్ నెట్ బాల్ బాలికల విభాగంలో నల్లగొండ జిల్లా జట్టుకు రెండవ స్థానం



**నాగార్జునసాగర్, మే 21 (నిఘా న్యూస్):** జనగామ జిల్లా బతుకమ్మ కుంట స్టేడియంలో ఈనెల 15 నుండి 18 వ తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ నెట్ బాల్ టోర్నమెంట్ బాలికల విభాగంలో నల్లగొండ జిల్లా జట్టు ఉత్తమ ప్రతిభ కనబరిచి రెండవ స్థానం సాధించారని, నల్లగొండ జిల్లా జట్టు రెండవ స్థానం సాధించడంలో సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థులు కీలక పాత్ర పోషించారని ఉమ్మడి నల్లగొండ జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ జె కిరణ్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక సెయింట్ జోసెఫ్ హై స్కూల్ నందు నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ నెట్ బాల్ టోర్నమెంట్ బాలికల విభాగంలో పాల్గొన్న క్రీడాకారులను నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్, ఉమ్మడి నల్లగొండ జిల్లా కబాడీ ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి కర్తయ్య, సెయింట్ జోసెఫ్ హై స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ లలిత, సిస్టర్ మాతీన, పాఠశాల పిఈటి జె కిరణ్ కుమార్ అభినందించారు.

## లబ్ధిదారులకు తులం బంగారం ఇవ్వాల్సిందే

### కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సబితా రెడ్డి



**మహేశ్వరం, మే 21(నిఘా న్యూస్):** ప్రభుత్వ ఏర్పడ్డ 100రోజుల్లోనే ఇస్తానన్న తులం బంగారం ఇవ్వాల్సిందేనని ఎమ్మెల్యే సబితారెడ్డి అన్నారు. తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన 43మంది లబ్ధిదారులకు మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ గవర్నమెంట్ ఏర్పడ్డ 100 రోజుల్లోనే ఇస్తామన్న తులం బంగారం, మహిళలకు 2 వేల 500, ఖచ్చితంగా ఇవ్వాల్సిందే అన్నారు. అలాగే కేసీఆర్ కిట్టు తరహా కిట్టు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ చెక్కులు అందుకుంటున్న సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వాణి రెడ్డి, టిఆర్ఎస్ అధ్యక్షుడు జిల్లెల లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్లు సప్పిడి లావణ్య రాజు ముదిరాజ్, రవి నాయక్, రెడ్డి గళ్ళ సుమన్, టిఆర్ఎస్ నాయకులు సామ్యూల్ రాజు, వెంకట్ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## ఎమ్మార్వో కార్యాలయం ముందు రైతుల నిరసన



**కొలిమిగుండ్ల, మే 21 (నిఘా న్యూస్):** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ నాయకులు, రైతులు కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు. రాంకో సిమెంట్ పరిశ్రమ వల్ల పంట పొలాలు దెబ్బతిన్నాయని రైతులు ఆవేదన చెందారు. పరిశ్రమ వల్ల నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ సిపిఐ నాయకులు రైతులు కలిసి తహసిల్దార్ బాల ఈశ్వర్ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. తమ సమస్యలు వచ్చే నెల రెండో తారీకు లోపు పరిష్కరించకుంటే ఇంకా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని రైతులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు శ్రీకాంత్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, పుల్లయ్య, పెద్దయ్య, గుత్తి వినోద్ కుమార్ సూర్యనారాయణ సిపిఐ నాయకులు రంగనాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మైనారిటీ మహిళలకు 200కుట్టు మిషన్ల పంపిణీ

### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, మే 21(నిఘా న్యూస్):** మహిళలు స్వయం ఉపాధి కల్పన, ఆర్థిక స్వాలంబనే ధ్యేయంగా మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. ఇందిరమ్మ మైనారిటీస్ మహిళా శక్తి పథకం రేవంతన్న భరోసా కార్యక్రమంలో భాగంగా రాజేంద్రనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ సంస్థ ద్వారా ఉచితంగా 200 మంది మైనారిటీ మహిళ సోదరీమణులకు కుట్టు మిషన్లను, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారులతో కలసి 200 మంది లబ్దిదారులకు అందచేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మహిళల పక్షపాతి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మైలార్దేవపల్లి డివిజన్ అధ్యక్షులు, ధనుంజయ్, ఖలేద్, రగడంపల్లి శ్రవణ్, పలుగు చెరువు మహేష్, శంషాబాద్ 4వార్డు మాజీ కౌన్సిలర్ జహంగీర్ ఖాన్, ఇస్మాయిల్, మహేష్ గౌడ్, ఇంద్రపాల్ రెడ్డి, మహేష్ గౌడ్, ప్రజాప్రతినిధులు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## మంత్రి సీతక్కను కలిసిన ఓబీసీ నేతలు



**ఆలేరు, మే 21 (నిఘా న్యూస్):** ప్రగతి భవన్‌లో బుధవారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్కను, బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర ఓ,బిసి మెంబర్ ఎగ్గిడి శ్రీశైలం కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడి మధుసూదన్ రెడ్డి బీసీ సంఘం నాయకులు పేరపు రాములు క్యామ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎంను కలిసిన విద్యార్థి నేతలు



**బెల్లంకొండ, మే 21(నిఘా న్యూస్):** మండలంలోని నాగిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన వైకాపా యువ నాయకులు జిల్లా విద్యార్థి విభాగ కార్యదర్శి వజ్రాల శ్రీనివాసరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లిలోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రాప్తాడు ఎమ్మెల్యే పుదుర్తి ప్రకాష్ రెడ్డితో పాటు మర్యాద పూర్వకంగా కలిశారు.

## తిరంగా యాత్రలో పాల్గొన్న కాషాయం శ్రేణులు



**ఆలేరు, మే 21 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని పాకిస్తాన్ పై ఆపరేషన్ సింధూర్ తో ఉగ్రవాదుల గుండెల్లో తూటాలు దింపిన జవాన్లకు మద్దతుగా మనోధైర్యాన్ని కల్పిస్తూ అమరులైన వీర జవాన్లకు నివాళులర్పిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా పట్టణ కేంద్రంలోని తిరంగా విజయోత్సవ యాత్రలో పాల్గొన్న భాగంగా ఆలేరు కాషాయం శ్రేణులు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా బిజెపి అధ్యక్షుడు పాశం, భాస్కర్, ఆలేరు పట్టణ బిజెపి ప్రబారి వడ్డేమాన్ నరేందర్, సాయి, బైరి మహేందర్ గౌడ్ కందుల శంకర్ ఎలాగల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేరేడ్ మెట్ డివిజన్ నూతన కార్యవర్గం



**మల్కాజిగిరి, మే 21 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ నేరేడ్ మెట్ డివిజన్ నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడుగా రాజలింగం, ఉపాధ్యక్షులుగా సాయి నరేష్, మహేష్ గుప్తా, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పంబలి యాదయ్య, ప్రధాన కార్య దర్శిగా ప్రవీణ్ జాన్ సన్ (బబ్లూ), ఆర్గనైజింగ్ కమిటీ మేకల రాజేష్, రాజు జెజే నగర్, సోషల్ మీడియా కృష్ణ, చార్లెన్ యాప్రాల్ నియమితులయ్యారు.

## వలిగొండలో రాజీవ్ గాంధీ వర్ధంతి



**వలిగొండ, మే 21 (నిఘా న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి ఆధ్వర్యంలో భారతరత్న మాజీ ప్రధాని రాజీవ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బత్తిని సహదేవ్ చెరుకు శివయ్య కాసుల వెంకన్న బత్తిని సత్యనారాయణ రేఖల ప్రభాకర్ ఆరోగ్యం ఉల్పి మల్లేశం చిలుకూరి సత్తిరెడ్డి సయ్యద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో..
# పాత కొత్త భేదం లేదు

- పార్టీ కోసం పనిచేసిన వారికే పదవులు
- కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి



**పెబ్బేరు, మే 21 (నిఘా న్యూస్):** 140 సంవత్సరాల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీది ఒకే కుటుంబమని వట్ట వృక్షం లాంటి కాంగ్రెస్ పార్టీ నీడన ఉండే ప్రతి కాంగ్రెస్ వాది పార్టీ బలోపేతం కోసం సైనికునిల పని చేయాలని వనపర్తి శాసనసభ్యులు సభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం వనపర్తి పట్టణం లోని కళ్యాణ సాయిఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లా డారు. వనపర్తి నియోజకవర్గంలో కొంతమంది ప్రతిపక్ష నాయకులు శిఖండి రాజకీయాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీలో కుటుంబ తగాదాలు ఉన్నాయంటూ నీతిమాలిన రాజకీయాలు చేస్తున్నారని వారందరికీ ఈ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత సమావేశమే చెంప పెట్టు కావాలని ఆయన పేర్కొన్నారు. నిరుపేదల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతో చేస్తుందని ఇలాంటి ప్రజా సంక్షేమం కోరే పార్టీలో పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి పదవులు దక్కుతాయని ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు. టీ పీసీసీ ఆదేశాల మేరకు పరిశీలకులు సంజయ్ ముదిరాజ్, గౌరీ సతీష్ సమక్షంలో నిర్వహిస్తున్న ఈ విస్తృతచారి సమావేశం కాంగ్రెస్ పార్టీ ఐక్యతను చాటి చెప్తుందని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ పదవులు ఆశించే ప్రతి ఒక్కరు ఒక్కొక్కరుగా దరఖాస్తు చేసుకుంటే పార్టీకి సులభతరం అవుతుందని గ్రామ అధ్యక్షుడు, మండలా ధ్యక్షుడు, జిల్లా అధ్యక్షులకు సంబంధించి పదవుల ఆశించే వారందరూ గ్రామ స్థాయిలోనే పూర్తిస్థాయి సమన్వయంతో పేర్లను ఎంపిక చేయాలని ఎమ్మెల్యే సూచించారు. నేడు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలు నిరుపేదలకు ఎంతో ఉపయోగ కరంగా ఉన్నాయన్నారు. ఆర్టిసి బస్సులో మహిళల ఉచిత ప్రయాణం, ఉచిత విద్యుత్తు, 500కే వంట గ్యాస్ సిలిండర్ల పంపిణీ, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా భూమిలేని నిరుపేదలకు 12 వేల రూపాయల పంపిణీ పథకం, రైతు భరోసా, రాష్ట్రానికే తలమానికంగా చెప్పుకునే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం,మహిళా సంఘాల భాగస్వామ్యంతో ఏర్పాటుచేసే సోలార్ ప్లాంట్లు, మహిళా సంఘాల బలోపేతం కోసం చేసే ఆర్టీసీ బస్సులో కొనుగోలు,ఈ విధంగా మహిళా అభ్యున్నతి కోసం 10లక్షల కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాల పనితీరును ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సోషల్ మీడియా ప్రతినిధులు వెనుకబడి పోతున్నారని ప్రతి ఒక్కరు పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు.గత పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ పార్టీ చేసిందేమీ లేదని, ప్యాకేజీ నెంబర్ 27,బీమా ఫేస్1 ఫేస్2, గుడిపల్లి రిజర్వాయర్, కల్వకుర్తి ఎత్తిపోతల లాంటి అనేక ప్రాజెక్టుల నిర్మాణంలో డాక్టర్ చిన్నారెడ్డి పాత్ర ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులకు అక్కడక్కడ చిన్నచిన్న బొక్కలు పెట్టి తామే వనపర్తి నియోజకవర్గాని సాగునీరందించామని గొప్పలు చెప్పడం హాస్యాస్పదమన్నారు.మార్చి 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు వనపర్తికి వచ్చిన సందర్భంలో 1000కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని 500పడకల ఆసుపత్రి, ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్, 100 కోట్లతో రోడ్ల నిర్మాణం 50 కోట్లతో గ్రామీణ రోడ్ల నిర్మాణం, వసతి గృహాల నిర్మాణం లాంటి మరెన్నో పథకాలకు శంకుస్థాపనలు చేసుకున్న అభివృద్ధి జరగలేదంటూ సోషల్ మీడియా వేదికగా నిస్సిగ్గుగా ప్రచారం చేయడం వారికే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే విమర్శించారు.మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని వారికి అప్పజెప్తే 10 సంవత్సరాల కాలంలో అప్పుల తెలంగాణ చేసిన ఘనత బిఆర్ఎస్ నాయకులదని ఎమ్మెల్యే దుయ్య బట్టారు. కాంగ్రెస్ పార్టీలో ఎంతో సమన్వయం ఉం టుందని అలాంటి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం గ్రామాల్లోని కార్యకర్తలు, నాయకులు సైనికుల్ల పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని వేరే వారికి అవకాశం ఇస్తే కాళ్లలో కట్టె పెట్టి అభివృద్ధికి ఆటంకాలుగా మారతారని ఎమ్మెల్యే తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కొత్త పాత బేధం లేకుండా ఎలాంటి బేశజాలు లేకుండా ప్రతి ఒక్కరు పని చేద్దామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి,ఆదిత్య రెడ్డి, టీపీసీసీ పరిశీలకులు సంజీవ్ ముదిరాజ్, గౌరీ సతీష్, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పీసీసీ సభ్యులు శంకర్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, ప్రభుత్వ ప్లీడరు కిరణ్ కుమార్, వనపర్తి జిల్లా దిశా కమిటీ సభ్యులు ధనలక్ష్మి, శంకర్ నాయక్, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసిలు, సింగిల్ విండో అధ్యక్షులు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల అధ్యక్షులు, ఎన్ఎస్ యూఐ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్దలు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కన్నుల పండువగా నల్ల పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

### మూడు రోజుల పాటు నిర్వహించ నున్న ఉత్సవాలు



**రాజేంద్రనగర్, మే 21(నిఘా న్యూస్):** రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడలోని శ్రీ నల్లపోచమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్స వాలను బుధవారం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య వైభవంగా ప్రారంభమయ్యాయి.బాబు జగ్జీవన్ రామ్ యూత్ అసోసియేషన్ సభ్యులు,ప్రణవ భక్త సమాజం సభ్యుల ఆధ్వర్యంలో ఈ మహోత్సవాలను కన్నుల పండుగగా నిర్వహిస్తున్నారు. మూడు రోజుల పాటు జరగనున్నాయి.ఈ మహోత్సవాల్లో బుధ వారం ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచకం, మాతకపూజ, గోపూజ, పంచగవ్యప్రసన్యం దీక్షా రాధన, అఖండ దీపారాధన,యాగశాల ప్రవేశం, అనంతరం అమ్మవారి విగ్రహ ఊరేగింపు నిర్వహిం చారు. స్థానిక ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపులో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భారీ ఏర్పాట్లు చేశారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో చుట్టు పక్కల ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. సాయంత్రం 5 గంటల నుండి వివిధ పూజలు ఉంటాయన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కమిటీ సభ్యులు కోరారు.



మాజీ రాజ్యసభ సభ్యుడు వి. హనుమంతరావు ఆధ్వర్యంలో పంజాగుట్ట చౌరస్తాలో మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి జూపల్లి కృష్ణారావు,మాజీ మంత్రి జానారెడ్డి ,ఎమ్మెల్యేలు దానం నాగేందర్, బీర్ల ఐలయ్య, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, చైర్మన్లు శివసేనారెడ్డి సాయికుమార్, టీపీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

- పంజాగుట్ట, మే 21(నిఘా న్యూస్):

### జాతీయ క్రీడల్లో రాణించిన...
## మహిళ కానిస్టేబుల్‌ను అభినందించిన సిపి



**వరంగల్, మే 21 (నిఘా న్యూస్):** జాతీయ స్థాయి ఫెన్సింగ్ క్రీడలో రాణించిన ఆర్మ్డ్ రిజర్వ్ మహిళా కానిస్టేబుల్ ను, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ బుధవారం అభినందించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న జి.స్పందన గత నెల పంజాబ్ రాష్ట్రం జలందర్ నిర్వహించిన మొదటి ఆల్ఇండియా పోలీస్ కబడ్డీ క్లస్టర్ 2024 - 25 క్రీడా పోటీల్లో ఫెన్సింగ్ క్రీడలో సినియాన్ వుమెన్స్ టీం ఫాయిల్ విభాగంలో కాంస్య పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలసిన స్పందనను వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ క్రీడల్లో రాణించే పోలీస్ సిబ్బందికి పూర్తి సహకారాన్ని అందించడం జరుగుతుందని. జాతీయ స్థాయి క్రీడల్లో రాణించే పోలీస్ క్రీడాకారులకు ప్రత్యేక ప్రోత్సహకాలు వుంటాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పరిపాలన విభాగం అదనపు డిసిపి రవి, ఏ.ఆర్ ఏసిపి అంతయ్య పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



**మౌలాలి, మే 21(నిఘా న్యూస్):** మల్లాపూర్, హెచ్‌బి కాలనీలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరా గాంధీ కుటుంబం మొత్తం దేశానికి, దేశ ప్రజల సేవకే అంకితమైం దన్నారు. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు అనేక సంస్కరణలు తెచ్చి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాడని కొనియాడారు. తెలంగాణ ప్రజల చి రకాల ఆకాంక్ష ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కూడా రాజీవ్ గాంధీ సతీమణి సోనియాగాంధీ ఇవ్వడం వల్లే సాధ్యమైందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో హెచ్‌బి కాలనీ అధ్యక్షులు పోలపాక అంజయ్య, సీనియర్ నాయకులు బొంగోని ఉమేష్ గౌడ్, గడ్డం యాదగిరి, నెమలి అనిల్, ఉదేయ్, దంతురి రాజు, ఎం.బాలరాజ్, శ్రీనివాస్, శ్రవణ్, సురేష్, మనోహర్, సోమయ్య, అనిల్, శైలజ, సోనీ, ఈర్షత్, భాను కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన వనపర్తి ఎమ్మెల్యే



**పెబ్బేరు, మే 21 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే తెలంగాణ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలు, గ్రామీణ ప్రాంతాలు సైతం సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తున్నాయని వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని కళ్యాణసాయి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోనే తెలంగాణ రాష్ట్రం సర్వతోభివృద్ధి సాధిస్తుందని మారుమూల ప్రాంతంలోని గ్రామీణ ప్రాంతాలకు సైతం ప్రభుత్వ పథకాలు గడపగడపకు చేరుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయబడిందన్నారు.పల్లె ప్రాంతాల్లోని నిరుపేదలు సైతం ఎమ్మెల్యేలు, ఎంపీలు,మంత్రులు,తినే సన్న బియ్యం భోజనాన్ని ప్రతి ఇంట్లో తింటున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ప్రతి ఒక్క పథకం నిజమైన లబ్ధిదారులకు అందుతుందని మరో మూడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వ పాలననే కొనసాగుతుందనీ రానున్న లోకల్ బాడీ ఎన్నికలలో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెపిలిపించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఆయన 503మందికి సీఎం సహాయనిధి లబ్ధి దారులకు చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా 201 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు సంబంధించిన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి,పీసీసీ సభ్యులు శంకర్ ప్రసాద్,వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి జిల్లా దిశ కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, వ్యవసాయ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్లు,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆయా మండలాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, సింగిల్ విండో అధ్యక్షులు డైరెక్టర్లు,మాజీ జెడ్పిటిసిలు,మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, వనపర్తి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, పట్టణ మాజీ కౌన్సిలర్లు, యువకులు మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గోశాలను తనిఖీ చేసిన టీటీడీ చైర్మన్



**తిరుపతి, మే 21(నిఘా న్యూస్):** పలమనేరులోని టిటిడి గోశాలలో టిటిడి చైర్మెన్ బీఆర్ నాయుడు బుధవారం ఆకస్మిక పరిశీలన చేప ట్టారు. పలమనేరులో 450 ఎకరాలలో టిటిడి స్వదేశీ గో సంవర్ధ సంస్థ 500 గోవులతో గోశాల నడుస్తోంది. గోవుల సంరక్షణ సక్రమంగా లేకపోవడం, అపరిశుభ్రంగా పరిసరాలు ఉండడంపై టిటిడి ఛైర్మెన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గోశాల రోజువారి నిర్వహణపై వారం రోజుల లో నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గోశాలలోని గోవులకు టిటిడి ఛైర్మెన్ పశుగ్రాసం పెట్టారు. గోవులకు అందిస్తున్న దాణా, తాగునీరు, వైద్యం తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# రెండో విడత మిషన్ ఇంద్రధనస్సు ప్రారంభం



**వికారాబాద్, మే 21 (నిఘా న్యూస్):** అనివార్య కారణాల వలన వ్యాధి నిరోధక టీకాలు వేయించుకొని చిన్నారులకు రెండవ విడత వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం మే21 బుధవారం నుండి ప్రారంభమైందని, మే నెల 28వ తేదీ వరకు కొనసాగుతుందని డాక్టర్ సౌమ్య వెల్లడించారు. వికారాబాద్ జిల్లా పరిధిలోని రామయ్య గూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మిషన్ ఇంద్రధనస్సు రెండవ విడత కార్యక్రమాన్ని డాక్టర్ సౌజన్య ప్రారంభించి, చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేయిస్తేనే ఆరోగ్యంగా ఉంటారని గుర్తు చేశారు. చిన్నారులకు భవిష్యత్తులో తదితర వ్యాధులు దరి చేరవని చిన్నారుల తల్లిదండ్రులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి మురళి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

# రాజీవ్ గాంధీకి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**బాలాపూర్, మే 21 (నిఘా న్యూస్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెల గూడ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమంలో టీయుఎఫ్ఐడీసీ ఛైర్మెన్ చల్లా నర్సింహారెడ్డి, రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ దేశానికి సేవలు, ఐటీ రంగానికి దేశంలో ప్రవేశపెట్టి ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించిన నాయకుడని కొనియాడారు. నివాళులర్పించిన వారిలో మాజీ కార్పొరేటర్ గజ్జెల రాంచందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లా బాల్ రెడ్డి, సిద్దాల శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ నిమ్మల వెంకటేష్ గౌడ్, కాంటెస్టెడ్ కార్పొరేటర్లు పరుశురాం, శేఖర్ రెడ్డి, శ్రీనివాస్, ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ సభ్యులు మదారి శ్రీనివాస్, సోషల్ మీడియా సభ్యులు సిద్దేశ్వర చారి, ఐత రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యోగా డే



**చింతూరు, మే 21(నిఘా న్యూస్):** యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ జూన్ 21 తేదీను ఇంటర్నేషనల్ యోగా డే డిసెంబర్ 2014లో డిక్లేర్ చేయటం జరిగినది. మొదటి ఇంటర్నేషనల్ యోగా డే ను జూన్ 21,2015 తేదీన 170 దేశాలు కు పైన నిర్వహించడం జరిగినది. దీనిలో భాగంగా ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ అధ్వర్యంలో ఐటిడిఏ నుండి ఆశ్రమ బాలికల స్కూల్, చింతూరు వరకు వివిధ శాఖల ఉద్యోగులతో ర్యాలీ గా వచ్చి యోగా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. యోగా ఆంధ్రా 2025 భాగంలో మే 21 నుండి యోగా కార్యక్రమం ప్రారంభించడం జరిగింది అని పి ఓ పేర్కొన్నారు. మొదట పి ఓ మాట్లాడుతూ యోగా వలన ఆరోగ్యం గా ఉండొచ్చు అని దాని వలన కలిగే ప్రయోజనాలు, ప్రతి ఒకరు వారి ఆరోగ్యం కోసం ఒక ముప్పై నిమిషాలు యోగాకు కేటాయించాలని అని అన్నారు. తదుపరి స్వయంగా యోగాకు సంబంధించిన ఆసనాలు అందరితో వేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి, ఏటిడబ్ల్యూఓ, తహశీల్దార్, ఎంపీడీవో ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తే క్రిమినల్ కేసులు : వాణిరెడ్డి

**ఉప్పల్ సర్వేనెంబర్ 789/1లో ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు**



**ఉప్పల్, మే 21 (నిఘా న్యూస్):** ప్రభుత్వ స్థలాల రక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఉప్పల్ ఎమ్మార్వో టి. వాణిరెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ తాసిల్దార్ వాణిరెడ్డి ఆదేశాల మేరకు ఉప్పల్ ఆర్,ఐ సామ్సన్ పాల్, జూనియర్ అసిస్టెంట్ వెంకన్న,అలివేలు ఇతర అధికారులు బుధవారం ఉప్పల్ మండల పరిధిలోని ఉప్పల్ లోని హై కోర్టు కాలనీలోని సర్వేనెంబర్ 789/1లో ప్రభుత్వ హెచ్చరిక బోర్డు పెట్టడం జరిగింది, ఉప్పల్ లోని హైకోర్టు కాలనీలో ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు రెవెన్యూ నడుం బిగించింది,బోర్డులను తొలగిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఉప్పల్ తహసిల్దార్ వాణి రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# రైల్వే అండర్పాస్ కల్వర్టులు పూర్తి చేయాలి



**సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు**

**ఆలేరు, మే 21 (నిఘా న్యూస్):** ఆలేరు పట్టణ కేంద్రంలోని ఆలేరు రైల్వే అండర్ పాస్ గ్రామాలలో కల్వర్టులు పూర్తి చేయాలని 12వ మహాసభ పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో కామ్రేడ్ పొత్తు ప్రవీణ్ చౌడబోయిన పరశురాములు అధ్యక్షతన జరిగింది ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు సిపిఐ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ వెనుకబడిన ఆలేరు ప్రాంత అధికార పార్టీ అభివృద్ధిని చేస్తున్నామని చెప్పే విషయంలలో వాస్తవాలు లేవని అర్భన్టాలు తప్ప ఆచరణలో ఏ ఒక్కటి అమలు కావడం లేదని రైల్వే అండర్ పాస్ 10 సంవత్సరాలుగా బి.ఆర్.ఎస్ పార్టీ పట్టించుకోలేదని ఇప్పుడున్న అధికార పార్టీ పనులను వేగవంతం చేయడం లేదని అలాగే కొలనపాక జైను దేవాలయానికి వెళ్లే పెద్దవాగు వర్షాలు వస్తే ప్రయాణాలు పూర్తిగా ఆగుతున్నాయని అక్కడి గ్రామ ప్రజలు జనగామ నుండి సిద్దిపేట జిల్లా నుండి ఆలేరు ప్రయాణిస్తున్నారని అదే విధంగా చాలా గ్రామాలలో కలుగట్టులు ఎక్కడ కూడా పనులు ప్రారంభించలేదని రాబోయే వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని అన్నాడు. వెంటనే సర్వే చేయించి సరిపడ్డ నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని మహాసభ ద్వారా డిమాండ్ చేశారు. జిల్లా యంత్రాంగం పూర్తిగా ప్రభుత్వం నిర్ణయిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు అన్నింటిని పూర్తి చేయలేకపోతున్నారని విమర్శించారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం ఐకెపి కేంద్రాలలో వేలకింటలు నిల్వ ఉంటున్నాయని కాంట్రాక్టర్ల ధాన్యాన్ని తీసుకుపోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నా రని క్వింటాల్కు 6,7 కిలోల తగ్గింపు చేసి ధరలు నిర్ణయిస్తున్నారని విమర్శించారు. అధికారులు అట్టి దోపిడిని అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాసభలో నూతన కమిటీ ఎన్నిక కావడం జరిగింది ఆలేరు మండల సిపిఐ కౌన్సిల్ సభ్యులు 17 మందితో ఎన్నుకోవడం జరిగింది. మండల కార్యదర్శిగా చౌడబోయిన కనకయ్య సహాయ కార్యదర్శిగా తిట్టు ఆంజనేయులు పొన్నబోయిన రవి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభలో మాటూరు జానమ్మ సారా ఉదయ గిరిపోయిన స్వామి పోతు ప్రవీణ్ రాజు కందుల మధు తదితరులు పాల్గొన్నారు.

# రాజపేటలో రాజీవ్ గాంధీకి నివాళులు



**రాజపేట, మే 21 (నిఘా న్యూస్):** రాజపేట మండల కేంద్రంలోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి పూలమాలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ దేశానికి రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ప్రజలకు ఎనలేనిసేవలు చేశారని ఆర్థిక సంస్కరణలు ఐటి, విధానాన్ని అమలు పరిచారని తీసుకొచ్చారని అన్నారు కాంగ్రెస్ పార్టీ హయాంలో రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు జవహర్ రోజ్ గార్ యోజన పథకం కింద గ్రామపంచాయతీ కమ్యూనిటీ హాల్ కార్యాలయాలు నిధులు ఏర్పాటు చేశారని,ఇందిరా ఆవాస్ యోజన పథకం కింద గృహ నిర్మాణాలు భూమిలేని నిరుపేదలకు భూములు ఇవ్వడం జరిగిందని రాజీవ్ గాంధీ వర్ధంతి సమావేశంలో పేర్కొన్నారు. అనంతరం విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మండల గ్రామ పట్టణ అధ్యక్షులు ఐరన్ నవీన్ కుమార్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేష్ కుర్రారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బసవరాజ్ గౌడ్ గొలనుకొండ బిక్షపతి గొలను స్వామి పొట్ట బత్తిని వెంకటేశు రేగు,సిద్ధులు సంగు లక్ష్మణ్ సురేష్ కొత్త కనకయ్య పుల్లంగారి పోశయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు ఎమ్మార్వోను సన్మానించిన సిబ్బంది



**ఆలేరు, మే 21 (నిఘా న్యూస్):** నూతనంగా ఆలేరు తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన ఆంజనేయులు, ప్రస్తుతం ఉన్న ఎమ్మార్వో అంజిరెడ్డిని సన్మానించిన ఆలేరు తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ పూర్ణచందర్ సీనియర్ అసిస్టెంట్ రాంప్రసాద్ జూనియర్ అసిస్టెంట్ స్వామి, రికార్డు గదుల పర్యవేక్షణాధికారి సురేష్ నాయక్ తహసిల్దార్ అశోక్ జూనియర్ అసిస్టెంట్ సతీష్, కుమార్ సీనియర్ అసిస్టెంట్ భద్రయ్య రికార్డ్ అసిస్టెంట్ భవాని నిరోషా జూనియర్ , రికార్డ్ అసిస్టెంట్ మహమ్మద్ అబ్జల్, సర్వేర్ రోజన్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్ కొరుటూరు ఉపేందర్, ధరణి ఆపరేటర్ నందు సిబ్బంది కిష్టయ్య కొత్త శ్రీనివాస్ కిష్టయ్య,తదితరులు పాల్గొన్నారు.

# నాచారంలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి



**హైదరాబాద్, మే 21 (నిఘా న్యూస్):** రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా నాచారం డివిజన్ చౌరస్తాలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి.ఎస్ ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతిపిన్న వయసులోనే ప్రధాన మంత్రి పదవిని అధిష్ఠించిన రాజీవ్ గాంధీ దేశ భవిష్యత్తుకు నాడు నాటిన అభివృద్ధి మొక్కలు నేడు వృక్షాలై ఫలాలు అందిస్తున్నాయి. ఆయన దూరదృష్టితో సైన్స్ అండ్ టెక్నాలజీ, ఆర్థిక వ్యవస్థ సరళీకృతం చేయడం, పరిశ్రమలకు రాయితీలు, పంచా యతీ రాజ్ వ్యవస్థ పటిష్ఠత వంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని గుర్తు చేశారు. అనంతరం వి.ఎస్. ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ 21వ శతాబ్దిలో దేశాన్ని నూతన పథంలో నడిపించేలా దిశానిర్దేశం చేశారు. ఆయన యువతరంలో శక్తిమంతమైన మార్పును ఆకాక్షించి కంప్యూటర్ యుగానికి నాంది పలకడంతో ఇప్పుడు దేశం ప్రగతి దిశలో పయనిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో జి.క్రిష్ణా రెడ్డి, రఘుపతి రెడ్డి, రామ్ రెడ్డి, ఎం.శ్రీనివాస్ రెడ్డి, టోపిక్ కన్న, చిలుకా నగర్ మాజీ అధ్యక్షులు బాలరాజు, రామక్రిష్ణ, అజీమ్, సుధాకర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు నరేష్, ఫిరోజ్, ఈసుప్, ప్రవీణ్, ఈజామ్, మహిళా అధ్యక్షురాలు ఉమ, షినాజ్, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, నిజాం, క్రుపాకర్, కాపి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



**రాజపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొద్దుల సుధాకర్ కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత. బుధవారం జరిగిన వివాహ వేడుకలో మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.**

**- రాజపేట, మే 21(నిఘా న్యూస్):**

# ఘనంగా రాజీవ్ వర్ధంతి వేడుకలు



**రామంతాపూర్, మే 21 (నిఘా న్యూస్):** రామంతాపూర్లో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు ,ఎస్ .సి .సెల్ ,బి సి సెల్ నాయకులు ఎన్ఎస్ యుఐ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమీనాబాద్లో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి**



**అనంతగిరి, మే 21 (నిఘా న్యూస్):** మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో రాజీవ్ గాంధీ 34వ వర్ధంతిని అనంతగిరి మండల పార్టీ అధ్యక్షులు ముస్క శ్రీనివాసరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుర్ర సుధారాణి, పుల్లారెడ్డి మాజీ ఎంపిపి చుండూరు వెంకటేశ్వరరావు వర్కింగ్ ప్రెసిడెంట్ పాచ్ఛా బాబు గ్రామ శాఖ అధ్యక్షుడు సాదే కోటేశ్వరరావు బోడపూడి సత్యనారాయణ చిలకమూడి శ్రీను. రామినేని అప్పారావు మీసాల లక్ష్మీ నారాయణ. శీను, కీత లక్ష్మీనారాయణ రామినేని సైదమ్మ వీరబాబు మీసాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీపై ప్రజా వేదికలో సామాజిక తనిఖీ



**ఆలేరు, మే 21 (నిఘా న్యూస్):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక బుధవారం మండల పరిషత్ కార్యాలయం నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ టి నాగిరెడ్డిని డివిఓ ఎం ఉపేందర్రెడ్డి ఏవిఎంఆర్, ఆదిత్య వర్ధన్ ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్ ఎం పి ఓ అనురాధ ఏపీఓ అరుణకుమారి టిఏఎస్ రామచంద్రయ్య చారి టెక్నికల్ ఇండస్ట్రీస్ మాటూరి మానస గౌడ్ పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. వేతనాలు 2,21,78954, మెటీరియల్ కింద 41,49047 రూపాయలు మొత్తం 2,632800=00, రూలకు సామాజిక తనిఖీ నిర్వహించడం జరిగింది.

# కొండగట్టుకు బయలుదేరిన హనుమాన్ భక్తులు



**రాజపేట, మే 21 (నిఘా న్యూస్):** రాజపేట మండల కేంద్రం నుండి 41 రోజుల దీక్ష ముగించుకొని మాల విరమణ కోసం గురుస్వామి ఎర్రగోకుల హనుమంతు ఆధ్వర్యంలో కొండగట్టుకు బయలుదేరిన హనుమాన్ దీక్ష స్వాములు రాజపేట వీధుల గూండా రామనామ పారాయణ చేస్తూ స్వాముల సంఘం మధు జనసిద్దులు ఎర్ర గోకుల వినోద్ గొట్టిపాముల సాయి షర్టు రవీందర్ ఐరన్ పరశురాములు సిరిపంగ శీను కోయ ఉపేందర్ దోమల అంజి చుంచు ప్రవీణ్ అడిగి నారాయణ, పిషేక్,గణేష్, మాయదరి ప్రవీణ్ తదితరులు వెళ్లారు.



# జూన్ 21న చరిత్ర సృష్టించ బోతున్నాం

### ప్రధాని హాజరయ్యే కార్యక్రమంలో ఐదు లక్షల మందితో యోగా డే నిర్వహణ : చంద్రబాబు

**విశాఖపట్నం, మే 21 (నిఘా న్యూస్):** గుంటూరు జిల్లా ఉండవల్లిలో యోగాంధ్రా వెబ్ సైట్ ను ప్రారంభించి సీఎం చంద్రబాబు జూన్ 21న ఏపీలో ఒక చరిత్ర సృష్టించ బోతున్నామని అన్నారు. జూన్ 21న విశాఖపట్నంలోని ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు ఐదు లక్షల మందితో యోగాడే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇది ఒక ప్రపంచ రికార్డు కానుందని రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల మంది యోగాలో పాల్గొనే కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరవుతారని సీఎం తెలిపారు.


# కరెంట్ స్తంభంలో చెలరేగిన మంటలు



**అంబర్‌పేట్, మే 21(నిఘా న్యూస్):** బాగ్ అంబర్ పేట్ సోమ సుందర్ నగర్ కాలనీలోని ఒక కరెంటు స్తంభంలో బుధవారం రాత్రి ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఒక పక్క వర్షం పడుతుండగా సడన్ గా ఈ మంటలు వచ్చి వైరు పూర్తిగా కాలిపోయింది. ఇక్కడి అన్నపూర్ణ రెసిడెన్సి వద్ద ఈ సంఘటన చోటు చేసుకుంది. విషయాన్ని కాలనీవాసులు కరెంట్ డిపార్ట్మెంట్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు వచ్చి మరమత్తులు చేశారు. మంటలు చెలరేగడానికి గల కారణాలు తెలియ రాలేదు.

# శ్రీవారికి మైసూరు రాజమాత అఖండాలు విరాళం

### రంగనాయకుల మండపంలో అందజేసిన ప్రమోదా దేవి



**తిరుమల, మే 21(నిఘా న్యూస్):** తిరుమల శ్రీవారికి మైసూరు రాజమాత ప్రమోదా దేవి రెండు భారీ వెండి అఖండాల(అఖండ దీపాలు)ను సోమవారం విరాళంగా అందించారు. ఈ అఖండాలు గర్భగుడిలో వెలిగించే సంప్రదాయ దీపాలు. సుమారు 300 సంవత్సరాల క్రితం అప్పటి మైసూరు మహా రాజు ఇలాంటి దీపాలను ఆలయానికి విరాళంగా అందించినట్లు చరిత్రలో ఉంది. ఇప్పుడు మళ్లీ మైసూరు రాజమాత వాటిని సమర్పించడం విశేషం. ఒక్కో వెండి అఖండం సుమారు 50 కిలోల బరువుంటుంది. తిరుమలలోని రంగనాయకుల మండపంలో ఆమె ఈ భారీ వెండి అఖండాలను అందించారు. టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎంసెట్ క్వాలిఫై కాని వారికి

# ఇంజనీరింగ్ సీట్లు



- ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో సీట్ల వేలం
- బీసీ విద్యార్థులకు 10 వేల ర్యాంకు నిబంధన ఎత్తివేయాలి
- కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలి
- బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు విక్రమ్ గౌడ్

**హైదరాబాద్, మే 21 (నిఘా న్యూస్):** 2008లో అప్పుడు ప్రభుత్వంతో కొట్లాడి ఫీజుల రియంబర్స్మెంట్ స్కీమ్ సాధించామని, బీసీఈలో ఉన్న ముస్లిమ్స్ మైనారిటీలకు ర్యాంకులతో సంబంధం లేకుండా పూర్తి ఫీజులు ఇస్తున్నారని కానీ బీసీ విద్యార్థులకు మాత్రం 10వేల ర్యాంకు నిబంధిత పెట్టి మిగిలిన వారికి కేవలం 35వేల మాత్రమే ఇస్తున్నారని దానివల్ల టాప్ టెన్ కాలేజెస్ లో బీసీ విద్యార్థులకు సీట్లు వచ్చిన అట్టి ఫీజులు లక్ష నుంచి రెండు లక్షలు ఉండడంతో కట్టలేక చదువుకు దూరం అవుతున్నారని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే బీసీ విద్యార్థులకు ర్యాంకు నిబద్ధత ఎత్తివేస్తామని మిగతా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థుల, బీసీ విద్యార్థులకు కూడా పూర్తి ఫీజులు చెల్లిస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌తో పాటు కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టారని కాబట్టి వెంటనే ఈ పదివేల ర్యాంకు నిబద్ధత ఎత్తివేసి బీసీ విద్యార్థులకు న్యాయం చేయాలని లేదంటే వేల మంది విద్యార్థులతో పెద్ద ఉద్యమాన్ని నిర్మిస్తామని విక్రమ్ గౌడ్ హెచ్చరించారు.

ఇంజనీరింగ్ బి క్యాటగిరి దోపిడిని అరికట్టాలని న్యాయమైన ర్యాంకులు వచ్చిన వారికే బి కేటగిరిలో సీట్లు ఇవ్వాలని కానీ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలో ఒక మాఫియాలా తయారై కనీసం ఎంసెట్‌లో క్వాలిఫై కానీ వారికి కూడా మార్కెట్లో కూరగాయల సీట్లను అమ్ముకుంటున్నారని దీనిపై ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని విక్రమ్ గౌడ్ కోరారు.

కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొడుగు మహేష్ యాదవ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంద్రం రజక ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులపై కలెక్టర్‌కు ఫిర్యాదు

- గడువు ముగిసినా ఎన్నికలు నిర్వహించకుండా ఆర్థిక లావాదేవీలు జరుపుతున్నారని ఆరోపణలు
- ఆధారాలతో కలెక్టర్ కు వివరించిన జర్నలిస్టు నేతలు



**వరంగల్, మే 21 (నిఘా న్యూస్):** పదవీ కాలం ముగిసిన వెంటనే నైతికంగా వైదొలిగి ఎన్నికలు నిర్వహించాల్సిన గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు అనైతికంగా పదవుల్లో కొనసాగుతూ ఆర్థిక లావాదేవీలు జరపడాన్ని నిరసిస్తూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ హెచ్-143 ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కి పిర్యాదు చేయడం జరిగింది. ప్రెస్ క్లబ్ కమిటీలో ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు 13 మంది సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కి ఇవ్వడం జరిగింది. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ పదవీ కాలం ముగిసిన తర్వాత జరుగుతున్న ఆర్థిక లావాదేవీలపైన కలెక్టర్ కి సవివరంగా వివరించడం జరిగింది. అన్ని సావధానంగా విన్న కలెక్టర్ పూర్తి స్థాయిలో విచారణ జరిపి జర్నలిస్టులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం మీద సంతకాలు చేసిన వారిలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ బాధ్యులు గోకారపు శ్యాం కుమార్, బొడిగె శ్రీనివాస్, అల్లం రాజేష్ వర్మ, యాంసాని శ్రీనివాస్, సంపేట సుధాకర్, బూర్ల నరేందర్, నన్నపునేని భరత్, మంచాల రాజు, దొమ్మాటి శ్రీకాంత్, కందుకూరి సంజీవ్, వీరగోని హరీష్, కమటం వేణుగోపాల్, గుండెబోయిన దిలీప్ కుమార్ ఉన్నారు. కలెక్టర్ ను కలిసి పిర్యాదు చేసిన వారిలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బీఆర్ లెనిన్, హన్మకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మస్కపురి సుధాకర్, అర్షం రాజ్ కుమార్ తో పాటు ప్రెస్ క్లబ్ కమిటీ బాధ్యులు తదితరులు ఉన్నారు.

# నేటి నుండి క్షయ వ్యాధి నిర్ధారణ సర్వే ప్రారంభం

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.వెంకటరమణ



**వికారాబాద్, మే 21 (నిఘా న్యూస్):** టీ.బీ ముక్త్ అభియాన్‌లో భాగంగా క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు మే నెల 22వ తేదీ నుండి ప్రారంభించడం జరుగుతుందని, ఆగస్టు నెల 29వ తేదీ వరకు ఈ సర్వే కొనసాగుతుందని, వైద్య సిబ్బంది జిల్లా పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో పర్యటిస్తారని, వైద్య సిబ్బందికి ప్రజలు సహకరించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ, జిల్లా క్షయ వ్యాధి నివారణ వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షల నిమిత్తం ఛాతి ఎక్స రే అందుబాటులో ఉందని తెలిపారు. ప్రత్యేకంగా ఫోర్టబుల్ ఎక్స రే యంత్రం అందుబాటులో ఉందనే విషయాన్ని గుర్తు చేశారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్షయ వ్యాధికి గురి కావడానికి అధికంగా అవకాశాలు ఉన్న మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్, ధూమపానం చేసేవారిని వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. వీరితోపాటు వ్యాధి లక్షణాలు ఉన్నవారికి పరీక్షలు చేయడం జరుగుతుందని వివరించారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వం నేరుగా వారి బ్యాంక్ ఖాతాలలో నెలకు రూ వెయ్యి చొప్పున ఆరు నెలల పాటు జమ చేయడం జరుగుతుందని సూచించారు. పోషకాహారం నిమిత్తం ఈ రూపాయలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 2030 నాటికి క్షయ వ్యాధిని సమాజం నుండి తరిమి వేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వెల్లడించారు.

# ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి స్థల పరిశీలన



- బీసీ రెసిడెన్షియల్ పాఠశాల ముందు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం
- నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నాగార్జునసాగర్, మే 21 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణంలో భాగంగా నాగార్జునసాగర్ నియోజక వర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికై నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం సంబంధిత అధికారులతో కలిసి నాగార్జునసాగర్ వద్ద స్థలాన్ని పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ నాగార్జునసాగర్ ప్రభుత్వ బీసీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి అక్కడ ప్రధాన రహదారిపై తరచూ సంభవిస్తున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ప్రమాదాల నివారణకు గాను ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించేందుకు పరిశీలించి తగు ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు. బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలో డిగ్రీ కళాశాల వస్తున్న దృష్ట్యా ఇదివరకు ఉన్న పాత బీఈడీ కళాశాలను తమకు కేటాయించాలని బీసీ రెసిడెన్షియల్ పాఠశాల యాజమాన్యం జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. వారి కోరిక మేరకు జిల్లా కలెక్టర్ పాత బిఈడి కళాశాల భవనాన్ని పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ నందికొండ మున్సిపాలిటీలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి, స్థలానికి సంబంధించి భవిత కేంద్రంలో కల్పించాల్సిన సౌకర్యాలు, తదితర అంశాలపై మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, పెద్దవూర తహసిల్దార్ శ్రీనివాసరావు, ఏఈ లస్కర్లతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ,గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్, పెద్దఊర ఎంపీడీవో నాయక్, ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# భారీ వర్షాలకు మొలకెత్తిన వడ్ల కుప్పలు


### కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల పడిగాపులు



**తూప్రాన్, మే 21 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పండించిన పంటను కాంటపెట్టే క్రమంలో ప్రతిరోజు వర్షం కురవడంతో ఎక్కడి వడ్ల కుప్పలు అక్కడే అన్న చందంగా మారిపోయింది. రైతన్నలు ఆరుగాలం కష్టపడి పంట పండించి చేతికి వచ్చిన పంటను కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబెట్టగా వరుణుడు కరుణించక నిరంతరం వర్షం కురయడంతో వడ్ల కుప్పలు అతలా కుతులం కావడంతో రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు లేక సరైన సమయానికి లారీలు రాక ఎక్కడివి అక్కడే వడ్ల కుప్పలు ఉండిపోవడం, దీనికి తోడు నిరంతరం వర్షం కురవడంతో వడ్లు కొట్టుకు పోవడంతో పాటు నాని మొలకెత్తడం జరుగుతుంది. ఈ దృశ్యాన్ని చూసిన రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వారన్నారు.

# హైదరాబాద్‌లో పలు చోట్ల భారీ వర్షం

- ఉరుములు, మెరుపులతో దంచికొట్టిన వాన
- లోతట్టు ప్రాంతాలు జలమయం
- ట్రాఫిక్‌కు అంతరాయం
- తెలంగాణ జిల్లాల్లోనూ పలుచోట్ల భారీ వర్షం



**హైదరాబాద్, మే 21(నిఘా న్యూస్):** హైదరాబాద్‌లోని పలుచోట్ల వర్షం భారీ వర్షం కురిసింది. మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్, కొత్తపేట, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, మారేడుపల్లి, తిరుమలగిరి, బేగంపేట, అల్వాల్, సైదాబాద్, సంతోష్‌నగర్, చాదర్‌ఘాట్, జూబ్లీ హిల్స్, బంజారాహిల్స్, యూసఫ్‌గూడా, అమీర్‌పేట్, ఎస్సార్‌నగర్, ఎర్రగడ్డలో వర్షం పడుతోంది. దీంతో పలుచోట్ల రహదారులపై నీరు నిలిచింది. వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. పలు ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది. చాలాచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురుస్తోంది. ఉదయం నుంచి తీవ్రమైన ఎండ ఉండగా వాతావరణం ఒక్కసారిగా మారి భారీ వర్షం పడిరది. వర్షం ధాటికి లోతట్టు ప్రాంతాలతో పాటు రహదారులు జలమయమవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పాతబస్తీతో పాటు శివారు ప్రాంతాల్లో భారీ వర్షం కురియడంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించింది. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో కూడా వర్షం పడిరది. వర్షం ధాటికి కరెంట్ సరఫరా నిలిచిపోయింది. మ్యాన్‌హోళ్లు పొంగి పోర్లుతుండటంతో జీహెచ్‌ఎంసీ అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షం దంచికొట్టింది. ఉమ్మడి వరంగల్, నల్గొండ, కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షం పడుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్, నెల్లికుదురు, ఇనుగుర్తి, బయ్యారం, డోర్నకల్, మరిపెడ, నర్సంపేట, నర్సింహులపేటలో భారీ వర్షం కురుస్తోంది. తెలంగాణ వ్యాప్తంగా వాతావరణం మేఘావృతమైంది. భారీ వర్షం కురుస్తోండటంతో ఎండల నుంచి ప్రజలు ఉపశమనం పొందుతున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నాగార్జున సాగర్, కోదాడ, నల్లబండగూడెం, హుజూర్‌నగర్, చింతలపాలెం, మేళ్లచెరువు మండలాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతోంది. సూర్యాపేట జిల్లాలోని నల్లబండగూడెం సవీరీపంలో ఓ చెట్టు కింద మేకల మందపై పిడుగు పడటంతో 39మేకలు మృతి చెందాయి. అయితే మరో ఐదు రోజులు భారీ వర్షసూచన ఉందని హైదరాబాద్ వాతావరణశాఖ అధికారులు తెలిపారు. గురువారం కూడా భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు పేర్కొన్నారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. మరోవైపు వరంగల్, సూర్యాపేట జిల్లాల్లో వర్షం కురుస్తోంది. నర్సంపేట, ఖానాపురం మండలాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ద్రోణి, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కురవనున్నాయి. బుధవారం తూర్పు, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్‌తో పాటు సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వర్షం కురిసే అవకాశం ఉంది. పలుచోట్లు పిడుగులు పడే అవకాశం ఉంది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com